RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 182 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, జనవరి 10 , 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 182 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, January, 10 , 2026 | PAGES : 8 RS : 4 /-



## నేను నెహ్రూని ఆరాధిస్తా..

## కానీ ఆయన విధానాలను

# సమర్థించను

### ఎంపీ శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ,:కాంగ్రెస్ సీనియర్ నేత,తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అంటే తనకు ఎంతో గౌరవం ఉందన్నారు. ఆయన దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలంగా నాటారని అన్నారు. అయితే, ఆయన విధానాలని గుడ్డిగా సమర్థించనని వ్యాఖ్యానించారు.కేరళ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలకు అర్హమైనవని పేర్కొన్నారు. 1962లో చైనా విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాల్లో తప్పులు ఉన్నాయన్నారు. దాని సాకుగా బీజేపీ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఆయన పేరును దుర్వినియోగం చేయడం సరికాదన్నారు.



## గ్లోబల్ డెస్టినేషన్‌గా

# తెలంగాణ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలిత మేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతంవాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.



## టిక్కెట్ ధరల పెంపు మెమోలు

# ఎలా ఇస్తారు

- ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే.



న్యూఢిల్లీ,జనవరి9 : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండోదశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్నారు. ఏటా మాదిరిగానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్జడెట్‌ను సమర్పించనున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడింది. దీంతో ఆదివారమైబడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.

## జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు

# బడ్జెట్ సమావేశాలు




## మిర్యాలగూడ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం

### డిసిఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి

**నల్లగొండ,తెలంగాణ దిశ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు. డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు.



# డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### నియామకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.



## ఉర్దూ వర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వం నోటీసులు

### నందినగర్‌లో విద్యార్థులతో సమావేశమైన కేటీఆర్

**హైదరాబాద్,,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మోలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నందినగర్‌లో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌లా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం భూములు లాక్కోవడం ఇదే మొదటిసారి కాదని ఆయన అన్నారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కూడా 100 ఎకరాలు తీసుకున్నారని, ఈ విషయానికి సంబంధించి విద్యార్థులు పోరాడినప్పటికీ ఆందోళనను అణిచివేశారని అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోనూ ఇదే విధమైన భూదందా చేశారని మండిపడ్డారు. అక్కడ 400 ఎకరాలు తీసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకుని ఆదేశాలు ఇచ్చేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు.



## కవితను టార్గెట్ చేసిన

# కేటీఆర్ టీమ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** శాసనమండలిలో మొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగంతో మాట్లాడింది కదా.. తమ కుటుంబ దైవం లక్ష్మీనరసింహస్వామి, తన ఇద్దరు కొడుకుల పై ఒట్టు వేసి.. తనది ఆస్తికోసం పోరాటం కాదని.. ఆత్మగౌ రవం కోసం పోరాటమని చెప్పింది కదా..పదేళ్లలో ఏం పీకి కట్టలు కట్టిన మని జాతీయస్థాయికి పోయినమని..తన తండ్రి పరిపాలనను ఉద్దేశించి విమర్శించింది కదా.. ఇక ఎప్పుడైతే కవిత ఆ మాటలు మాట్లాడిందో.. అప్పటినుంచి కేటీఆర్ కాంపౌండ్ లో పనిచేసే వ్యక్తులు రెచ్చిపోవడం మొదలుపె ట్టారు. సోషల్ మీడియాలో కవితను ఉద్దేశించి పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ఆమె ఉంటే ఎంత.. చస్తే ఎంత అన్నట్టుగా పోస్టులు పెడుతున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో కవిత మీద కాంగ్రెస్ పార్టీ కంటే, కాషాయం పార్టీ కంటే గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియానే యుద్ధం చేస్తోంది. కవిత వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా పోస్టులు పెడుతోంది. ఇక కిరాయి యూట్యూబ్ ఛానల్స్ అయితే పిచ్చిపిచ్చిగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. కెసిఆర్ లాంటి మహానుభావుడి కడుపులో కవిత అనవసరంగా పుట్టిందని.. ఇప్పుడు తండ్రికి తలంపులు తెచ్చే దుర్మార్గానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తున్నారు. చెత్త అని, చెదలు అని, కేసుల మాఫీ కోసం కాంగ్రెస్ పార్టీ, బిజెపి నాయకులతో చేయి కలిపిందని ఆరోపిస్తున్నారు.



## అదేపనిగా నెహ్రూ పై


# విమర్శలు తగవు

### భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

తిరువనంతపురం, జనవరి9 : కాంగ్రెస్ విధానాలను విమర్శిస్తూ బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కొంతకాలంగా విమర్శలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తాజాగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడని కొనియాడారు. అయితే నెహ్రూపై తన అభిమానం గుడ్డిది కాదని అన్నారు. నెహ్రూ పొరపాట్లు చేసి ఉండొచ్చని, అయితే దేశంలోని అన్ని సమస్యలకూ ఆయనే కారణమంటూ నిందించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నెహ్రూ వారసత్వంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇంటర్నేషన్ బుక్ ఫెస్టివల్‌లో లో శశిథరూర్ మాట్లాడారు. 'నేను నెహ్రూ అభిమానిని. అయితే ఆయన నమ్మకాలు, విధానాలన్నింటికీ గుడ్డిగా తలాడించను. ఆయన ఆలోచనా దృక్పథం ప్రశంసనీయమైంది. ఆయన తీసుకున్న అనేక చర్యలు ప్రశంసలకు అర్హమైనవి. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఆయన దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు (మోదీ ప్రభుత్వం) ప్రజాస్వామి వ్యతిరేకులని కాదు. అయితే నిశ్చయంగా వారు నెహ్రూ వ్యతిరేకులు. సమస్య ఏదైనా నెహ్రూను వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇండియా-చైనా మధ్య 1962లో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని కేసుల్లో మోదీ ప్రభుత్వం విమర్శలకు ఆధారాలుండవచ్చని, ఆ యుద్ధంలో చైనాపై ఓటమికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు కారణం కావచ్చని అన్నారు.

# కాప్రా నాలా బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

## - హైడ్రాకు లేఖ రాసిన నార్త్ ట్యాంక్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్


GOVERNMENT OF TELANGANA
IRRIGATION &CAD DEPARTMENT

From
Sri V.Rama Krishna, M.E.,
Executive Engineer(FAC),
North Tanks Division,
Buddha Bhavan, 3rdFloor,
Secunderabad-3,
Email: ee_ntd@yahoo.com.

To
The Commissioner,
HYDRAA,
Buddha Bhavan, MG Road,
Secundrabad.

Lr.No.EE/DEE-3/NTD/2026/28 Dt.07.01.2026.

Sir,

Sub:- GHMC- Lakes- MedchalMalkajigiri District- Keesara Division – Kapra Mandal and Village -SyNo.395- Illegal Constructions by Encroachment of Nala -Request for action against Encroachment – Reg.

Ref: - 1. Tahsildar Lrno.B/1660/2025 Dt.20.11.2025
2. Public Grievance Petition to this office by Sri T.Gagan Kumar, Medchal Malkajiri Dist. Dt. 16.12.2025.

* * * * * *

Anent to the ref 1st cited, where in the Tahsildar, Kapra has submitted that a building is being constructed on the buffer zone of Nala in Syno.395 situated in Kapra Village to which a building permission was accorded by GHMC Officials. In this regard I have attended Joint Inspection along with concerned AEE and Mandal Surveyor, Kapra for verification of the same. From prima facie it is confirmed that a building is being constructed in buffer zone of Surplus course of Kapra Lake (Oora Cheruvu).

From records verification it is identified that, Irrigation remarks were submitted through TG-bPass application with required nala and buffer demarcation sketch. Inspite of demarcated buffer zone, the plot owner has encroached on the buffer and has raised RCC Structure. Further it appears that nala alignment was intentionally altered as observed from village map, in which case the entire plot will fall under buffer zone.

In view of the encroachment, the Commissioner, HYDRAA is requested for site inspection for fact verification and to initiate necessary action.

1. Copy of Note Submitted for TG-bPass

Yours faithfully,
Executive Engineer (FAC),
North Tanks Division, Hyd.

**ఏఎస్ రావునగర్, జనవరి 09, (తెలంగాణ దిశ)** :కాప్రా చెరువు (ఊర చెరువు) నాలాను ఆక్రమించి జరుపుతున్న నిర్మాణాన్ని కూల్చి వేయాలని కోరుతూ హైడ్రా కమిషనర్ కు నార్త్ ట్యాంక్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రామకృష్ణ లేఖ రాశారు. రాధిక, దమ్మాయిగూడ ప్రధాన రహదారిలో వినాయకుని ఆలయం ఎదురుగా నాలా పక్కన చేపడుతున్న నిర్మాణం అనేక వివాదాస్పద మలుపులకు కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడ బఫర్ జోన్ లో ఐదు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారని ప్రాథమికంగా కాప్రా మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ ధ్రువీకరించారు. నిర్మాణ పనులను నిలిపివేయాలని ఆదేశించారు. అయినప్పటికీ సదరు భవన



యజమాని నిర్మాణ పనులను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. దీంతో జోక్యం చేసుకున్న తహసిల్దార్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు నీటిపారుదల శాఖ అధికారులకు లేఖలు రాశారు. ఆర్ టిఐ కార్యకర్త తాదూరి గగన్ కుమార్ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన అధికారులు పిల్లర్లను



రెండు సార్లు కూల్చివేశారు. అయినప్పటికీ నిర్మాణం కొనసాగుతుండడంతో అధికారుల లేఖలతో పాటు గగన్ కుమార్ స్వయంగా నీటిపారుదల శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో పాటు ప్రజా భవన్ లో ఫిర్యాదులను అందజేశారు. ఇందుకు స్పందించిన నార్త్ ట్యాంక్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ సదరు నిర్మాణం బఫర్ జోన్ లో జరుగుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. బఫర్ జోన్ లో జరుగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ కు లేఖ రాశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**చర్లపల్లి, జనవరి 09, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కు చెందిన సురేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన సమయంలో సహాయం అందించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వ్యక్తికి చేర వేయడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డప్పు గిరిబాబు, కోల నరేష్ గౌడ్, కోటేశ్ రెడ్డి, రెడ్డి నాయక్, లోక్ నాథ, కె. అనిల్, సాంబరాజు, పృధ్వి, దేవేందర్, సతీష్, సాయిరాం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో మెట్రో రైలు, ఫ్లై ఓవర్లు నిర్మించాలి

**కుత్బుల్లాపూర్, జనవరి 09, (తెలంగాణ దిశ)** :కూకట్ పల్లి, మూసాపేట్ నుండి ఐడిఐ జీడిమెట్ల మీదుగా అల్వాల్ కు మెట్రో లైన్ ప్రతిపాదనతో పాటు బాలానగర్ నుండి గండి మైసమ్మ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోనే మినీ ఇండియాగా పిలవబడుతున్న మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో లక్షలాది మంది కార్మికులున్న పారిశ్రామిక వాడలు, వందలాది బస్తీలు, సుమారు 6 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లి, మూసాపేట్ నుండి ఐడిఎ, జీడిమెట్ల నుండి అల్వాల్ వరకు మెట్రో రైలును పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గండి మైసమ్మ నుండి బాలానగర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం కోసం సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి తో చర్చించాలని కోరారు. హెచ్ఎంటి ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా గత 40 సంవత్సరాల క్రితం మూతపడ్డ ఏపీ టెక్స్ టైల్స్ కర్మాగారాన్ని



పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్, ఎం. మదన్ గౌడ్, పెంటయ్య ముదిరాజ్, రామకృష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఆకట్టుకున్న రామాయణం ప్రదర్శన








**కుషాయిగూడ, జనవరి 09, (తెలంగాణ దిశ)** :సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈసీఐఎల్ లోని శ్రీ చైతన్య హైస్కూల్ లో శుక్రవారం నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థుల తల్లులు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు తీర్చి అందంగా అలంకరించారు. అనంతరం భోగి మంటలు, హరిదాసుల సంకీర్తనలు, గాలిపటాలు ఎగురవేసి సందడిగా గడిపారు. ముఖ్యంగా స్కూల్ లో నిర్వహించిన సంబరాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన రామాయణం ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. సీతారాముల కళ్యాణం, వాలి వధ, యుద్ధకాండ, రావణాసుర వద, శ్రీ సీతారాముల పట్టాభిషేకం నిర్వహించారు. ఈ రామాయణం ప్రదర్శనలో రాముడిగా ధీరన్, సీతమ్మ పాత్రలో తన్విక, లక్ష్మణుడిగా చాణిక్య, భరతుడిగా ప్రణవ్, ఆంజనేయుడిగా నిహాల్, రావణాసురుడిగా పలుగుల అద్విత్, దశరధుడి పాత్రలో ఇషాన్ తో పాటు వివిధ పాత్రల్లో చిన్నారుల వేషధారణలు వారి ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది.




రామాయణం ప్రదర్శనతో స్కూల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆధ్యాత్మిక విలువలు నేర్పి వారికి మన మూలాలను తెలిపే అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రభు, ఉపాధ్యాయులు సంధ్యారాణి, సత్యవాణి, అనుప్రిత, శ్రీదేవి, గౌతమి, వరలక్ష్మి, పరిపూర్ణ, జ్యోతి, శిరీష, హిమబిందు, పర్వీన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బిజెపి నిరసన దీక్ష

**కుత్బుల్లాపూర్, జనవరి 09, (తెలంగాణ దిశ)** : నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డివిజన్లో అంతర్గత రోడ్లు గుంతల మయంగా మారడంతో ఆగ్రహించిన బిజెపి నేతలు నడిరోడ్డుపై నిరసనకు దిగారు. ప్రగతి నగర్ లోని బావర్చి సర్కిల్ నుండి అలీప్ సర్కిల్ వరకు క్షేత్రస్థాయిలో రోడ్లను భాజపా నేతలు పరిశీలించారు. ప్రగతి నగర్ ప్రధాన రహదారిలో అనునిత్యం లక్ష వరకు జనాభా రాకపోకలు జరుగుతాయని ఇలాంటి రోడ్డును మరమ్మతులు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పనలో ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు నడి రోడ్డు మీద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ప్రగతి నగర్ నుండి జేఎన్టీయూ వరకు రోడ్డు విస్తరణకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అది విస్తరించకపోగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు కూడా చేయలేకపోవడంతో ప్రధాన రహదారి



గుంతల మయంగా తయారయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, సుబ్బారావు, సుమన్ రావు, రచ్చ చక్రధర్, జక్కుల రవి యాదవ్, మందపాటి శ్రీధర్ రెడ్డి, సాయి కిషోర్, మదన్ గౌడ్, శివకుమార్ గుప్తా, లక్ష్మి, వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్స్ కాలనీలో రేషన్ షాప్ ప్రారంభం

**కుత్బుల్లాపూర్, జనవరి 09, (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ సర్కిల్ 273 డివిజన్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్స్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కార్డును ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట సర్కిల్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాసరావు, మైసిగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, దాసరి మహేష్, కొలన్ సత్తిరెడ్డి, బాల బ్రహ్మచారి, శంకర్ ముదిరాజ్, అనిల్, వికాస్, జైపాల్, గోవర్ధన్, బబ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహార



భద్రత కార్డులు కలిగి ఉన్న వారికి హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ సరుకులను పంపిణీ చేశారు. డబుల్ బెడ్ రూమ్స్ లో చౌక ధరల దుకాణం ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన జిహెచ్ఎంసి అధికారులు

**శేరిలింగంపల్లి, జనవరి 09,(తెలంగాణ దిశ)** : హైటెక్ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా గుల్ మోహర్ పార్కు నుండి తారానగర్ ఫ్లై ఓవర్ అలాగే అమిన్ పూర్ రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్డు ఫ్లై ఓవర్ పనుల పురోగతిని పరిశీలించారు. సంబంధిత అధికారులను పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్ రోడ్డు పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు అడిషనల్ కమిషనర్ కు తెలియజేశారు. హెచ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లై ఓవర్, అండర్ పాస్ స్థలాన్ని అడిషనల్ కమిషనర్ శ్రీజన సందర్శించారు. పనులకు సంబంధించి పురోగతిని జోనల్



కమిషనర్ హేమంత్ అడిషనల్ కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, సీసీపీ వెంకన్న, సిటీ ప్లానర్ శ్యామ్, ఏసీపీ వెంకటరమణ, డీఈ ప్రాజెక్ట్స్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలకు విశేష స్పందన

## - 118 మందికి పరీక్షలు



**ఏఎస్ రావునగర్, జనవరి 09, (తెలంగాణ దిశ)** :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఉమా గౌరీ ఆదేశాల మేరకు కాప్రాలోని మూడు వేర్వేరు ప్రదేశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. జై జవాన్ కాలనీ కమ్యూనిటీ హాల్, కాప్రా సబ్ సెంటర్ తో పాటు కుషాయిగూడ పీహెచ్ సీ లో ఉచిత వైద్య శిబిరాలను



ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలను జిల్లా టిబి ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి సందర్శించారు. ఈ వైద్య శిబిరాలలో సుమారు 118 మందికి ఉచితంగా వివిధ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ కుషాయిగూడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ గీత, పీహెచ్ సి సిబ్బంది రజిని, ఝాన్సీ, రాంసింగ్, మధురవాణి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**కుత్బుల్లాపూర్, జనవరి 09, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు పేదలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ఎల్ఓసి పత్రాలను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా వారికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు స్పందించి విషయాన్ని హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి పత్రాలను మంజూరు చేయించారు. వీటిని శుక్రవారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజల సంక్షమానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి పలువురికి చెక్కులు మంజూరు చేయించినట్లు హన్మంత్ రెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగా ఎండి గౌస్ కు రూ. 50 వేలు, అక్కిన బోయిన మణెమ్మకు రూ. 60 వేలు, గుడి ఆకాష్ కు 60 వేలు, శనిగరం వరుణ్ కుమార్ కు 33,500, డప్పు బాబురావు కు 52,500 లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి) పత్రాలను ఆయన లబ్ధిదారుల బంధువులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు బంగారు పథకాలు సాధించిన రాజేశ్వరమ్మ కు ఘనంగా సన్మానం

**శేరిలింగంపల్లి, జనవరి 09, (తెలంగాణ దిశ)** : ఎనభై సంవత్సరాల విభాగంలో మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన రాజ రాజేశ్వరమ్మను పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ సన్మానించారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమెన్ ఛాంపియన్, మెన్ ఛాంపియన్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలిచిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్రీడాకారులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి లక్ష్మణారెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మి, కోశాధికారి లక్ష్మమ్మ, ఉపాధ్యక్షులు ద్వారకా నాథ్, స్టేట్ ప్యాట్రన్ ఇగ్నైట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రమేష్, పాట్రన్స్ కళ్యాణి, శ్రీదేవి, పద్మశ్రీ, సావిత్రి గోపాల్, చిరంజీవి రెడ్డి, గోపీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సుంకాలపై మౌనమేల?

ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు తెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. తాను అనుకుంటు న్నట్టుగా ప్రపంచాన్ని నడిపించటానికి సుంకాల బెత్తం ఝుళిపించి, పెత్తనం చెలాయించాలని రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్నాడు. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ %ో% చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా %–% అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనం. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహం. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. కానీ, నోరు మెదపటానికి సైతం మన ప్రధాని మోడీ వెనకాడుతుండటం విచారకరం. ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇది కనీస వ్యాపార సూత్రం. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించింది. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న దన్నేమిటి? ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలింపులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటి? వెన్నెముక ఉన్న ఏ ప్రభుత్వమైనా ఇలాంటి ధోరణులపై తక్షణం స్పందించాలి. అవసరం లేని అంశాలపై రాద్ధాంతాలు చేసిబీ ఆత్మగౌరవానికి, సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే విషయాలపై మాట్లాడకుండా మిన్నకుండడం సమంజసం కాదు. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదం తలకెత్తుకున్న ట్రంప్.. ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధాయుధ అమ్మకాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. దరిమిలా విస్తారమైన అవకాశమున్న మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ మద గజాలను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోంది. అమెరికా అభీష్టానికి అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి– మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలూ, కష్టకారక లొంగుబాట్లూ వద్దంటూ ప్రజలూ గొంతెత్తాలి..!

## మౌలిక వసతుల కల్పనకు అవసరమైన

# నిధులు మంజూరు చేయాలి

### కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి





**కుత్బుల్లాపూర్, జనవరి 09, (తెలంగాణ దిశ):** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసికమిషనర్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ మేరకు వినతి పత్రం అంద జేసారు. వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వర్క్స్,కమ్యూనిటీ హాల్లు, పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసి కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు.

సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా పాలనా సౌలభ్యం కోసం కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేసి, 24 డివిజన్లను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత 10ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ పూర్తిగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

# సమాజాన్ని చైతన్య పరచడంలో టీఎస్ జెయు పాత్ర అభినందనీయం




- ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణలో టీఎస్ జెయు ప్రత్యేకం
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతను పాటించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద
- టీఎస్ జెయు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం
- పాల్గొన్న డిటిఓ శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, పలువురు పోలీస్ అధికారులు...



**వరంగల్, జనవరి09, (తెలంగాణ దిశ) :** సమాజాన్ని చైతన్య పరచడంలో (టీఎస్ జెయు) తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ పాత్ర అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కందికొండ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద, ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ డిటిఓ శోభన్, ట్రాఫిక్ సిఐ సుజాత, జాతీయ యువజన అవార్డు గ్రహీత సామాజికవేత్త మండల పరశురాములు, వరంగల్ ఎంఆర్ఓ శ్రీకాంత్, ఎన్ సీసీ కెప్టెన్ సతీష్, ఇంతేజార్గంజ్ సీఐ షుక్రు, మట్టేవాడ సిఐ కర్ణాకర్, ఎస్సైలు సందీప్, వెంకటేశ్వర్లు, రవికిరణ్, కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించడంలో టీఎస్ జెయు తన ప్రత్యేకతను చాటుతూ ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సమాజాన్ని చైతన్య పరచడంలో టీఎస్జె యు పాత్ర అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను బాధ్యతగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. బైక్ నడిపే వాళ్ళు మాత్రమే కాకుండా వెనకాల కూర్చున్న వాళ్లు కూడా హెల్మెట్ ధరించడం ఉత్తమమని సూచించారు. గజిబిజి జీవితంలో ఎన్నో రకాల సమస్యలు, మానసిక ఒత్తిడులు, ఆలోచనలు ఉండటం సహజమని, అయినప్పటికీ వాటిని అధికమించుతో తమ ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. మీ నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ వలన మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గ్రహించాలని, అంతేకాకుండా మీ కుటుంబాలు రోడ్డున పడతాయని విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. మీ భద్రత కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిటిఓ శోభన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని, రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు. ట్రాఫిక్ సిఐ సుజాత, ఇంతేజార్ గంజ్ సిఐ షుక్రు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, మీ భద్రతను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు. ర్యాలీలో కార్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర నాయకులు తోకల అనిల్, నాగపురి నాగరాజు, నరేష్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, లింగ బత్తిని కృష్ణ, అడుప అశోక్, నాగపూరి అవినాష్, కౌడగాని మోహన్, నీరుటి శ్రీహరి, మంతెన సురేష్, రావుల నరేష్, 28వ డివిజన్ అధ్యక్షుడు సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మోటివేటర్ బరుపాటి గోపి, ఎన్ సిసి స్టూడెంట్స్, ధ్రువ, పద్మావతి కాళా శాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఐపీవోలు.. కొనుక్కోండి షేర్లు




సోలార్ ఫొటో వోల్టాయిక్ మాడ్యూళ్ల తయారీ కంపెనీ సాత్విక్ గ్రీన్ ఎనర్జీ పబ్లిక్ ఇష్యూకి రూ. 442%–%465 ధరల శ్రేణి ప్రకటించింది. ఈ నెల 19న ప్రారంభంకానున్న ఇష్యూలో భాగంగా రూ. 700 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 200 కోట్ల విలువైన షేర్లను కంపెనీ ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి 23న ముగియనున్న ఇష్యూ ద్వారా రూ. 900 కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉంది. కంపెనీ లిస్టయితే రూ. 5,910 కోట్ల మార్కెట్ విలువను అందుకునే వీలుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 18న షేర్లను కేటాయించనుంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 477 కోట్లు సాత్విక్ సోలార్ ఇండస్ట్రీస్‌లో ఇన్వెస్ట్ చేయనుంది. ఒడిషాలోని గోపాల్‌పూర్ ఇండస్ట్రియల్ పార్క్‌లో 4 గిగావాట్ల సోలార్ పీవీ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. మరో రూ. 166.5 కోట్లు అనుబంధ సంస్థ రుణ చెల్లింపులకు వినియోగించనుంది. 2025 జూన్30కల్లా 3.8 గిగావాట్ల సోలార్ ఫొటోవోల్టాయిక్ మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. సోలార్ ప్రాజెక్టులకు ఎండ్‌టుఎండ్ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ సంబంధ సర్వీసులను కంపెనీ సమకూర్చుతోంది. సౌర విద్యుత్(సోలార్ పవర్) ఆధారిత వ్యవసాయ నీటి పంప్ సిస్టమ్స్ అందించే జీకే ఎనర్జీ పబ్లిక్ ఇష్యూకి రూ. 145%–%153 ధరల శ్రేణి ప్రకటించింది. ఈ నెల 19న ప్రారంభంకానున్న ఇష్యూలో భాగంగా రూ. 400 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 65 కోట్ల విలువైన 42 లక్షల షేర్లను ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు.

## కుషాయిగూడ బస్ స్టాండ్ వద్ద రోడ్డు నడకదారి కబ్జా.. ట్రాఫిక్ ఇబ్బందులు



**కుషాయిగూడ, జనవరి 09, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడ బస్టాండ్ సమీపంలో వ్యాపారులు నడకదారిని కబ్జా చేయడంతో ప్రతినిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. బస్సు స్టాండ్ చుట్టు పక్కల పార్కింగ్ తో పాటు తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుంది. ఈసీఐఎల్ కుషాయిగూడ ప్రధాన రహదారిపై సైతం నడకదారిని కబ్జా చేసుకొని వ్యాపారులు వస్తువులను నింపివేయడం వల్ల పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే ఎదురవుతున్నాయి. ఈ సందర్భంగా కాలనీ కమిటీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కుషాయిగూడ బస్టాండ్ పరిసరాల్లో నిత్యం రాకపోకలకు ఇబ్బంది జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ ను క్లియర్ చేయాలని అధికారులకు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు రోడ్ల కబ్జాపై దృష్టి సారించి వాహనాలు, పాదచారుల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు.

## డెరివేటివ్‌ల్లోకి వ్యవసాయేతర కమోడిటీ..

ముంబై: క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. నాన్–క్యాష్, నాన్–అగ్రికల్చర్‌కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లలోబ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ పెట్టుబడులను అనుమతించాలని యోచిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని చూస్తున్నట్టు బుధవారం సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. కాగా, నాన్–క్యాష్ సెటిల్డ్, నాన్–అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టుల్లో ట్రేడింగ్‌కు ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీవో)ను అనుమతించాలన్న ప్రతిపాదననూ పరిశీలిస్తున్నట్టు ఇక్కడ ఎంసీఎక్స్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన చెప్పారు.

ఆర్థిక వ్యవస్థలో కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లు కీలకపాత్ర పోషిస్తాయన్న పాండే.. ప్రపంచ స్థాయిలో ధరలను అనుసరించే స్థాయి నుంచి ఆ ధరలను నిర్ణయించే స్థాయికి భారత్ ఎదగాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఇక డిసెంబర్‌కల్లా కాంప్లియెన్స్ రిపోర్టుల కోసం కామన్ రిపోర్టింగ్ మెకానిజంలో కమోడిటీ–స్పెసిఫిక్ బ్రోకర్లనూ సమ్మిళితం చేయనున్నట్టు పాండే ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైల్లో సీట్ల వద్దకే ఫుడ్ డెలివరీ సేవలు

ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ మేక్‌మైట్రిప్, ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోతో కీలక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇరు సంస్థలు కలిసి 'ఫుడ్‌ఆన్ ట్రైన్' ఆఫర్ కింద ఇప్పుడు 130కి పైగా స్టేషన్లలో ఫుడ్ డెలివరీ సేవలను అందించనున్నాయి. మేక్‌మైట్రిప్ యాప్‌లో రైలు టికెట్ బుక్ చేసుకునే ప్రయాణికులకు ఈ సదుపాయం లభిస్తుంది. 'లైవ్ ట్రైన్ స్టేటస్' టూల్‌ను ఉపయోగించడం ద్వారా 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలను ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అందిస్తామని, టిఫిన్, లంచ్, డిన్నర్, స్నాక్స్ వంటి సేవలందిస్తామని మేక్‌మైట్రిప్‌ఒప్పందం సందర్భంగా వెల్లడించింది. మేక్‌మైట్రిప్ యాప్‌లో రైలు టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణికులు తమ ప్రయాణంలో ఆహారాన్ని కూడా ఆర్డర్ చేసుకోవచ్చని కంపెనీ తెలిపింది. జొమాటోతో భాగస్వామ్యం ద్వారా మరింత మెరుగైన సేవలను అందిస్తాం. మొబిలిటీ ఎకోసిస్టమ్‌లో వేగవంతమైన వినియోగ సేవలకు అవకాశం ఉంటుందని మేక్‌మైట్రిప్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాజ్ రిషి సింగ్ అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రోజుకు 90 వేల కంటే ఎక్కువ మంది రైల్వే ప్రయాణికులు ఇండియన్ రైల్వేస్ ఈ–క్యాటరింగ్ సేవలను ఉపయోగించారు. ఇది అంతకుముందు ఏడాది కంటే 66 శాతం పెరిగింది. రైలు ప్రయాణికులు మేక్‌మైట్రిప్ ప్లాట్‌ఫామ్ నుంచి తమకు నచ్చిన రెస్టారెంట్ భోజనాన్ని ఆర్డర్ చేసుకునే వీలుంటుంది.




## అదానీ పోర్ట్స్, ఓఎన్‌జీసీని దాటి విలువైన కంపెనీగా ఎటర్నల్

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో మాతృసంస్థ ఎటర్నల్ కీలక మైలురాయిని చేరుకుంది. నాటి ర్యాలీ తర్వాత ఎటర్నల్ మార్కెట్ విలువ దాదాపు రూ. 3.16 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దిగ్గజ అదానీ పోర్ట్స్, ఓఎన్‌జీసీ, ఆదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా మోటార్స్ లాంటి కంపెనీలను అధిగమించింది. సాయంత్రం మార్కెట్లు ముగిసే సమయానికి జొమాటో షేర్ ధర 1.19 శాతం పెరిగి రూ. 327.15 వద్ద ఉంది. గత నెలలో ఎటర్నల్ షేరు ధర 2.75 శాతానికి పైగా, గత మూడు నెలల్లో 31 శాతానికి పైగా పెరిగింది. ఈ నెల ప్రారంభంలో దేశీయ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్టు ప్రకటించింది. రానున్న రోజుల్లో షేర్ ధర రూ.420కి పెరగ వచ్చని విశ్లేషించింది. ఇటీవల జొమాటో ఆదాయం వేగంగా పెరుగుతుండటం, క్విక్–కామర్స్ విభాగం బ్లింక్‌ఇట్ నుంచి పెరుగుతు న్న రెవెన్యూ ద్వారా ఎటర్నల్ కంపెనీపై ఇన్వెస్టర్లకు విశ్వాసం పెరుగు తోంది.

## పేరులో మార్పు....

**నేను బత్తిని ప్రశాంతి గౌడ్ ను తెలియజేయునది ఏమనగా, నా పాస్ పోర్ట్‌లో నా పేరు పొరపాటున " బట్టిని" అని ముద్రించబడినది.**

**సరైన పేరు "బత్తిని ప్రశాంతి గౌడు మాత్రమే. ఇకపై అన్ని రికార్డులు, అధికారిక పత్రాలలో నా పేరు బత్తిని ప్రశాంతి గౌడ్ గా పరిగణించవలసిందిగా తెలియజేస్తున్నాను.**

**- బత్తిని ప్రశాంతి గౌడ్**

# సంక్రాంతి ముగ్గులు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

## మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి





**ఏఎస్ రావునగర్, జనవరి 09, (తెలంగాణ దిశ) :** సంక్రాంతి ముగ్గులు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలానగర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలితో పాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులు పోటీలలో విజేతలను ఎంపిక చేశారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పావని మణిపాల్ రెడ్డి కన్సొలేషన్ బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా పావని మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అనేది తెలుగింటి ఆడపడుచులకు ఎంతో ముఖ్యమైన పండుగని అన్నారు. ఈ పండుగను తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటామని తెలిపారు.

సాంప్రదాయబద్ధంగా 15 రోజులపాటు రంగురంగుల ముగ్గులు వేస్తూ మన సంతోషాన్ని, భావోద్వేగాలను వ్యక్త పరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, ఏవీఆర్ దత్తు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ గౌడ్, సెక్రటరీ నవీన్, కార్యదర్శి వెంకటరెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు అమ్మన్న శాస్త్రి, దశరథ గౌడ్, సీఎన్ రావు, వంజరి ప్రవీణ్, సంజీవరెడ్డి, వెంకటయ్య, పెంటయ్య గౌడ్, బాలరాజు, ప్రసాద్, మదన్, సుభాషిని, కరుణ, కవిత, పద్మా గౌడ్, మీరా, వాసుదేవ్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, గోపీ, సంపత్, వెంకటరాజ్యం, ఆంజనేయులు సాగర్, సుధాకర్, కిషోర్ సంగయ్య, అంజయ్య గౌడ్, చలపతిరావు, దస్బి, ఆనంద్ నాయుడు, ఉమేష్ చారి, రాజేష్ , నితీష్ చారి, శివ తదితరులు పాల్గొన్నారు.




## 'యూపీఐ క్రెడిట్ లైన్ ' సదుపాయం


ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం తన కస్టమర్లకు ప్రత్యేక యూపీఐ క్రెడిట్ లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకుతో భాగస్వామ్యం ద్వారా 'పేటీఎం పోస్ట్‌పెయిడ్'ను ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు ఏదైనా అవసరానికి తక్షణ చెల్లింపులు చేయవచ్చు. 'ఇప్పుడు ఖర్చు చేయండి, వచ్చే నెలలో చెల్లించండి' అనే ట్యాగ్‌లైన్‌తో పేటీఎం పోస్ట్‌పెయిడ్ ఉపయోగించి వినియోగదారులు 30 రోజుల వరకు వడ్డీ లేని క్రెడిట్‌ను పొందవచ్చు. ఇది రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది. వినియోగదారులు కేవైసీ పూర్తి చేసి, వారి యూపీఐ ఖాతాను సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో లింక్‌చేసి, యూపీఐ పిన్‌ను సెటప్ చేయడం ద్వారా పేటీఎం యాప్ నుంచి నేరుగా పేటీఎం పోస్ట్‌పెయిడ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఈడిజిటల్ క్రెడిట్ లైన్ రూ. 60,000 వరకుప్రీ–అప్రూవ్డ్ క్రెడిట్ పొందుతారు. దీనికి నెలరోజుల పరిమితి ఉంటుంది. ఈరుణాన్ని షాపింగ్, బిల్లుల చెల్లింపులు, రీఛార్జ్‌లు, బుకింగ్‌లు వంటి వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. వినియోగదారులకు 30 రోజుల వడ్డీ లేకుండా వాడుకుని, తిరిగి చెల్లించే సదుపాయం ఉంటుంది.

# టెకీలకు హైదరాబాదే అడ్డా...



హైదరాబాద్/బెంగళూరు: టెక్నాలజీ జాబ్ మార్కెట్‌లో బెంగళూరుకు హైదరాబాద్ గట్టి పోటీనిస్తున్నది. సీనియర్ ఇంజినీర్లకు, కొత్త బృందాల నిర్మాణానికి దేశ, విదేశీ సంస్థలు హైదరాబాద్‌నే కేంద్రంగా ఎంచుకుంటున్నాయి మరి. దీంతో డాటా ఇంజినీరింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ), రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్‌డీ) విభాగాలకు కేరాఫ్ అడ్రస్‌గా విరాజిల్లుతూ వస్తున్న బెంగళూరుకు హైదరాబాద్ వేగంగా ప్రత్యామ్నాయమవుతున్నదిప్పుడు. హైదరాబాద్‌కు సీనియర్ స్థాయి ఉద్యోగులను కంపెనీలు పంపుతున్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. బెంగళూరుతో పోల్చితే ఆయా ఉద్యోగుల వార్షిక జీతాలు హైదరాబాద్‌లో ఎక్కువగా పెరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ ఉద్యోగుల జీతాలు ఈ ఏడాది 8.6 శాతం పెరిగి హైదరాబాద్‌లో రూ. 30.4 లక్షలకు చేరాయి. బెంగళూరులో 5.6 శాతం వృద్ధితో రూ. 33.8 లక్షలుగా ఉన్నాయని టీమ్‌లీజ్ సంస్థ తెలిపింది. అలాగే ఇంజినీరింగ్, ఆర్అండ్‌డీ ఉద్యోగుల వేతనాలు హైదరాబాద్‌లో 11.1 శాతం ఎగిసి రూ. 20 లక్షలకు చేరితే, బెంగళూరులో 6.5 శాతం పెరిగి రూ. 24.5 లక్షలుగానే ఉన్నాయి. ఇక వేగంగా పెరుగుతున్న జీతాలు, భారీ సాలరీ ప్యాకేజీలేగాక.. జీవనశైలి, నివాసయోగ్యత కూడా బాగుండటం, ఖర్చులు తక్కువగా ఉండటం హైదరాబాద్‌పట్ల ఉద్యోగుల్లో డిమాండ్‌ను పెంచుతున్న అంశాలుగా నిలుస్తున్నాయని ఉద్యోగ నియామకాల కన్సల్టెన్సీ సంస్థ అడెకో భారతీయ మేనేజర్ సునీల్ చెమ్మన్‌కోటిల్ తెలిపారు. రియల్ ఎస్టేట్ పెట్టుబడులపై లాభాలు, అందుబాటులో పెద్ద ఎత్తున సాంకేతిక ప్రతిభ ఉన్న గ్రాడ్యుయేట్లు గూగుల్, మైక్రోసాఫ్ట్, జేపీమోర్గాన్, డీబీఎస్ బ్యాంక్, బాష్, హ్యూందాయ్ మొబిస్, ఈస్ట్‌మన్ కెమికల్, సంస్థలు తమ హైదరాబాద్ సెంటర్లను ఏఐ ఆర్అండ్‌డీ ల్యాబ్‌లుగా రూపాంతరం చేస్తున్నాయి.

# మారనున్న ఆ 26 రోడ్లు




విశాఖపట్టణం, : విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు. విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ. 174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు. భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం–సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది. 2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎటీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు. అడవివరం – గండిగుండం.. చిప్పాడ – పోలిపిల్లి.. నేరెళ్లవలస – తాళ్లవలస.. బోయపాలెం – మంగమారిపేట.. పరదేశిపాలెం – గంభీరం.. శివశక్తి నగర్ – ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం – హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

అనంతపురం, : మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్‌లు ప్రభుత్వ రాయితీతో మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు. ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు. మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ. 30 వేల నుంచి రూ. 42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్‌గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ. 6,500 నుంచి రూ. 7 వేల వరకు ధర పలుకుతుంది. విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ. 1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ. 45 లక్షలు రాయితీగా వచ్చింది. ప్రస్తుతం వారు నెలకు రూ. 1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ. 1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు. ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి,

శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

# ఎకరం రూ.177 కోట్లు



హైదరాబాద్, : హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూమి వేలం రికార్డు సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరానికి రూ. 177 కోట్లు చొప్పున భూమి పలికింది. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో, మొత్తంగా ఏడు ఎకరాల 67 సెంట్ల భూమిని ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేజిక్కించుకుంది. ఈ సంస్థ మొత్తం రూ. 1,357 కోట్లకు ఈ భూమి సొంతం చేసుకుంది. టీజీఐఐసీ అధికారుల ప్రకారం, ఈ వేలం రూ. 1,357 కోట్లతో పూర్తి అయింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, హైదరాబాద్ షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, ఐటీ, ఫార్మా, బయోటెక్ వంటి కంపెనీల కార్యాలయాలకు అనుకూలంగా ఉంది. గతంలో రాయదుర్గంలో ఎకరానికి రూ. 100–120 కోట్ల వరకు పలికేవి. ఈ సారి భారీగా పెరిగాయి. ఈ వేలంలో పాల్గొన్న మరో కొన్ని సంస్థలు కూడా పోటీ పడ్డాయి, కానీ ఎంఎస్ఎన్ రియాలిటీస్ అత్యధిక బిడ్‌తో విజయం సాధించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న ఈ భూమి, టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌లో భాగం. వేలం ప్రక్రియలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేశారు. ఎకరానికి రూ. 177 కోట్లు ధర నిర్ణయమై, మొత్తం మొత్తంగా రూ. 1,357 కోట్లు వసూలైంది. ఈ ధరలో భూమి అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కూడా చేరుతాయి. ఐటీ కారిడార్ మధ్యలో నాలెడ్జ్ సిటీ, ఫార్మా సిటీ, ఐటీ పార్కుల మధ్య ఈ స్థలం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్లాన్. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ భూమి ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి విపులమైన ఆదాయం లభించడంతో, మరిన్ని ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు మార్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ. ఈ సంస్థ గతంలో కూడా రాయదుర్గం ప్రాంతంలో పెద్ద భూములు కొనుగోలు చేసి, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. ఈ కొత్త భూమిపై ఐటీ పార్కులు, కార్పొరేట్ ఆఫీసులు నిర్మించే అవకాశం ఉంది. టీజీఐఐసీ ఎండీ శశాంక మాట్లాడుతూ.. తాజా ధర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మునుపటి రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. 2022లో కోకాపేట నియోపోలీస్‌లో జరిగిన వేలంలో ఎకరాకు రూ. 100.75 కోట్లు గరిష్ఠ ధర పలికిన రికార్డును.. ఈ రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వేలం అధిగమించింది. కొత్త రికార్డు ధర రూ. 177 కోట్లు కావడంతో.. ఇది గత కోకాపేట ధర కంటే దాదాపు 75% అధిక వృద్ధిని సాధించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల వాతావరణాన్ని నిర్మిస్తోందని.. పెట్టుబడిదారులు హైదరాబాద్ భవిష్యత్తుపై ఉంచిన నమ్మకానికి ఈ వేలం నిదర్శనమని శశాంక పేర్కొన్నారు. ఈ వేలాన్ని జేఎల్ఎల్ ఇండియా, ఎంఎస్టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఒకవైపు రాయదుర్గంలో వాణిజ్య భూములకు భారీ ధరలు పలకగా.. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు సైతం రికార్డు స్థాయి ధరలను నమోదు చేశాయి.

# సంక్షేమ పథకాలు కలిసొస్తాయా

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరిగినా గట్టెక్కిస్తాయని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పదే పదే సంక్షేమం పదాన్ని వల్లె వేస్తున్నారు. అభివృద్ధి అన్న మాట కంటే ఎక్కువగా సంక్షేమం అనే పదమే ఎక్కువ సార్లు ఆయన నోట వినిపిస్తుంది. గత పదిహేను నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు, ఆటో డ్రైవర్లకు పదిహేను వేల రూపాయలు వంటి పథకాలను అమలు చేశారు. వీటితో పాటు తల్లికి వందనంతో పాటు అన్నదాతకు అండగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేశారు. సంక్షేమం విషయంలో చంద్రబాబు ను ఎవరూ తప్పుపట్ట లేరు. గత మూడు దఫాలుగా... నిజానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు సంక్షేమం అమలు చేసిన దానికంటే ఎక్కువగా ఈ టర్మ్ లో అమలు చేసి చూపుతున్నారు. గతంలో మూడు దఫాలు ఆయన విజన్ తో పనిచేసేవారు. సంక్షేమం అనేది ఆయనకు లీస్ట్ ప్రయారిటీగా ఉండేది. రాష్ట్ర భవిష్యత్ అంటూ సుదూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారు. కానీ ఈసారి మాత్రం చంద్ర బాబు నాయుడు అందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షే మాన్ని కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పుడంతా సంక్షేమ మంత్ర మే ఆయన నోటి నుంచి వినిపిస్తుండటం ఒకింత పార్టీ నేతలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. చంద్రబాబు నాయుడు తన పై ఉన్న అపవా దును చెరిపేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయరు అన్న వారి నోళ్లను మూయించడానికే సంక్షేమాన్ని భారమైనా భుజానకెత్తుకున్నారంటున్నారు. అయితే సంక్షేమాన్ని అమలు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రెండోసారి విజయం సాధించారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోనూ అనేక సంక్షేమ పథకాలను ఇబ్బడి ముబ్బడి గా అమలు చేసిన కేసీఆర్ ను కూడా ప్రజలు ఓడించారు.

# పాల దిగుబడికి ఆవు మెదడులో ఇంప్లాంట్..

**రష్యాలో సంచలన ప్రయోగం**

**పాడి పరిశ్రమలో విప్లవాత్మక మార్పుల కోసం సరికొత్త అడుగు**



న్యూఢిల్లీ: పాడి పరిశ్రమలో పాల దిగుబడిని పెంచేందుకు రష్యాకు చెందిన 'నీరీ' అనే సాంకేతిక సంస్థ ప్రపంచంలోనే మొదటిసారిగా ఆవు మెదడులో న్యూరో ఇంప్లాంట్లను అమర్చింది. పాల ఉత్పత్తి పెంచేందుకు ఉన్న ఇతర పద్ధతులు ఫలించనప్పుడు, ఇలాంటి విప్లవాత్మక పరిష్కారం దిశగా అడుగులు వేయడం సంచలనం సృష్టిస్తోంది. 'నీరీ' గత నెలలో ఐదు ఆవులకు శస్త్రచికిత్సలు నిర్వహించి వాటి మెదడులో ఈ ప్రత్యేక పరికరాలను అమర్చింది. ఆవుల తల వెనుక ఒక స్టిమ్యులేటర్‌ను, మెదడు లోపలికి చొచ్చుకుపోయేలా కొన్ని ఎలక్ట్రోడ్లను అమర్చారు. ఆకలి, ఒత్తిడి, పునరుత్పత్తి వంటి వాటికి కారణమయ్యే మెదడులోని భాగాలను ఈ పరికరాల ద్వారా విద్యుత్తు ప్రేరణలతో ఉద్దీపన చేయవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆశ్చర్యకరంగా, ఈ ఆవులకు శస్త్రచికిత్స జరిగే సమయంలో స్పృహ ఉండటం గమనార్హం. అయినా అవి ఎటువంటి ప్రతికూల ప్రభావాలు లేకుండానే మళ్లీ పాల ఉత్పత్తి ప్రక్రియలోకి వచ్చేశాయి. అధికారిక డాటా ఇంకా విడుదల కానప్పటికీ, ఈ ఇంప్లాంట్ల వల్ల ఆవుల పాల దిగుబడి మెరుగుపడిందని 'నీరీ' పేర్కొంది. ఈ న్యూరో ఇంప్లాంట్ మెదడు ఉద్దీపన వంటి పూర్తిగా కొత్త విధానాలు, పాడి పరిశ్రమలో గణనీయమైన మార్పు తీసుకొస్తాయని భావిస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న మటన్ వ్యాపారులు..?



**లక్షెట్టిపేట,తెలంగాణ దిశ :**పట్టణంలో కరీంనగర్ చౌరస్తా ఉత్కూర్‌లో లో విచ్చలవి డిగా మాంసం విక్రమాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. అధికారులు సైతం మామూలుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు న్నాయి. దీంతో వ్యాపారులు తీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. ఎలాంటి పరీక్షలు లేకుండానే మేకలు గొర్రెలను వాదించి వారే ప్రజలకు మాంసం అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం మేకలు గొర్రెలను వదించే ముందు పశు వైద్యాధికారి పరిశీలించాలి.అది ఆరోగ్యంగానే ఉందని ధ్రువీకరించిన తర్వాతే వ్యాపారి వాటిని వదించాలి. అలాగే కోసిన మాంసన్నీ పరిశీలించి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ముద్ర వేస్తేనె వ్యాపారులు అమ్మకాలు జరపాలి. ఈ నిబంధనలు లక్షేటీపేటలో పాటించడం లేదు. వ్యాపారులే వదించుకోవడం ఆదివారం పండుగ రోజుల్లో మాంసం విక్రమాలు ఎక్కువగా సాగుతుంటాయి. రహదారుల పక్కన నిబంధనలు అతిక్రమించి మాంసం విక్రమాలు యధేచ్చగా సాగుతున్నాయి. తూతూ మంత్రంగానే తనిఖీలు చేసి వదిలేస్తున్నారు. మళ్లీ మటన్ వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇకనైనా మటన్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# అర్థరహితం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**వీటో అధికారంతో, కండబలంతో ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలకు ఆజ్యం పోస్తున్న అమెరికా, దాని అధ్యక్షుడు ట్రంప్.. యుద్ధాలను తానే ఆపానంటూ గొప్పలు చెప్పుకోవడం అర్థరహితం, అనుచితం. ఐక్యరాజ్య సమితి 80వ వార్షికోత్సవ సమావేశాలు వేదికగా.. ఏడు యుద్ధాలను ఆపానని చెప్పుకుంటూ.. ఈ అంతర్జాతీయ సంస్థ యుద్ధాలను ఆపడానికి ఏమి చేసిందంటూ హూంకరించారు. ప్రపంచ శాంతికి పెద్దదిక్కుగా ఉన్న ఐరాసను అన్ని విధాలా బలహీనపరుస్తూ.. అక్కడి తీర్మానాలకు పూచిక పుల్ల విలువ కూడా ఇవ్వకుండా చేస్తున్న పెద్దమనిషే ఈ వ్యాఖ్యలు చేయడం మరింత ఆందోళనకరం. నానాజాతి సమితి 26 ఏళ్లకే అంతర్ధానం కాగా, ఆ స్థానంలో ఆవిర్భవించిందే ఐరాస. పూర్తిస్థాయిలో జవజీవాలు నింపుకుం టామంటూ
'యుఎన్ 80 ఇనీషియేటివ్' పేరుతో ఈ ఏడాది ఒక కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. అది ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. అడ్డుకుంటున్నది సంపన్న దేశాలే. ప్రపంచ పెద్దనంటూ పెత్తనం చేస్తున్న అమెరికాసహా 118 దేశాలు తమ చందాలను పూర్తిగా చెల్లించకపోవడం, సకాలంలో అందజేయకపోవడం వల్ల గత ఏడేళ్లుగా తీవ్ర ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చి 11 నాటికి తమ వంతు మొత్తం సొమ్మును చెల్లించింది 193 సభ్య దేశాల్లో 75 దేశాలే!
ట్రంప్ ఆపానంటూ గొప్పలు చెప్పుకున్న వాటిలో మొదటిది ఇండియా – పాక్ యుద్ధమే. దీనిని పాక్ అంగీకరిస్తుండగా, మన విదేశాంగ శాఖ అంగీకరించడం లేదు. విశ్వగురుగా చెప్పుకునే ప్రధాని మోడీ మౌనముద్ర పాటిస్తున్నారు. ఇక మిగిలిన వాటిలో ఇజ్రాయిల్ – ఇరాన్ యుద్ధం ఒకటి. గాజా నుంచి ఇరాన్‌కు యుద్ధాన్ని విస్తరించేందుకు ఇజ్రాయిల్‌ను అనుమతించింది, పూర్తిస్థాయి ఆయుధ, ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నదే అమెరికా. స్వయంగా ఇరాన్ అణు కేంద్రాలపై నేరుగా బాంబుల వర్షం కురిపించింది ట్రంప్ ఏలుబడిలోనే. ఈ అండదండలు చూసుకునే అమెరికా మిత్ర దేశం ఖతార్ రాజధాని దోహాపై సైతం ఇజ్రాయిల్ దాడికి తెగించి, యుద్ధాన్ని విస్తరించింది. నాటో తరహాలో అరబ్ దేశాలు కూటమిగా ఏర్పడాలనే ప్రయత్నాలకు బీజం వేసింది ఈ పరిణామమే. ఇక గాజాలో పాలస్తీనా పౌరులను ముఖ్యంగా చిన్నారులు, మహిళల ఊచకోతకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌పై ప్రపంచమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నా అన్ని అండదండలు అందిస్తోంది అమెరికాసహా పాశ్చాత్యదేశాలే. ఇజ్రాయిల్, పాలస్తీనా ఉండాలన్న రెండు దేశాల వైఖరికి మద్దతిస్తున్న దేశాల సంఖ్య పెరుగుతున్నా.. వీటో చేస్తోంది అమెరికానే. ఇక ట్రంప్ ఆపినట్లు ప్రకటించిన యుద్ధాలన్నీ చిన్నచిన్న దేశాల మధ్య సరిహద్దు సమస్యలు, అంతర్గత సంక్షోభాలనే. ఒకవైపు నిధుల లేమితో సతమతమవుతున్న ఐరాసకు మరో వైపు వీటో అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా దాని శాంతి యత్నాలకు అడుగడుగునా సంకెళ్లు వేస్తున్నది అగ్రరాజ్యమే. ఇలా ఐరాసను కట్టిపడేసి డొల్ల సంస్థగా ఉందని, బలాన్ని ప్రదర్శించడం లేదని, నిర్వీర్యమైపోయిందని, ఉత్త మాటలతో సమస్యలు పరిష్కారమవుతాయా? లాంటి వ్యాఖ్యలు చేయడం.. దాని యుద్ధకాంక్షకు అన్ని సందర్భాల్లోనూ ఐరాస వంతపాడటం లేదని, వ్యతిరేకంగా తీర్మానాలు చేసేందుకు ప్రయత్నిస్తోందనే అక్కసే. ట్రంప్ ఇన్ని తీవ్ర విమర్శలు చేస్తున్నా.. శాంతి, సామరస్యాలే ప్రపంచ అభివృద్ధికి సోపానాలు అని ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామం.తప్పుడు ఆరోపణలు చేసి వెనిజులాను యుద్ధ నౌకలతో దిగ్బంధించడం, ఎయిర్ బేస్ ఇవ్వకపోతే యుద్ధం చేస్తానని ఆఫ్ఘనిస్థాన్‌ను హెచ్చరించడం, తన మిత్రదేశమైన డెన్మార్క్ గ్రీన్ లాండ్ ఇవ్వకపోతే యుద్ధం చేసైనా ఆక్రమిస్తానని ప్రకటించడం యుద్ధాలను ఆపడమా? అన్న ప్రశ్నకు బదులివ్వాల్సింది ట్రంపే. తైవాన్‌కు ఆయుధాలిస్తూ, ఇప్పుడు ఆఫ్ఘనిస్థాన్‌లో యుద్ధాన్ని రాజేయడం చైనాను సైతం యుద్ధంలోకి దింపడమే. అంతర్జాతీయ న్యాయాన్ని కాపాడటం కోసం ఏర్పాటుచేసిన ఐరాస సంస్థలే చట్టవిరుద్ధమని అమెరికా, ఇజ్రాయిల్ నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నాయి. ప్రపంచంలో సగానికిపైగా జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిక్స్ ప్లస్ కూటమి, షాంఘై సహకార సంస్థ లాంటివి మరింతగా బలపడటం అవసరం. సభ్యదేశాలన్నింటికీ సమానంగా అధికారాలు లేకపోవడం వల్లే అంతర్జాతీయ శాంతిని, భద్రతను పరిరక్షించడంలో ఐరాస విఫలమవుతుతోంది. ఐరాస, దాని అనుబంధ సంస్థలను తక్షణమే ప్రజాస్వామీకరించాలి. రష్యా నుంచి చమురు కొనుగోలు, సుంకాలు, వలసలు తదితర అంశాలపై ఐరాస వేదికగా మనదేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ట్రంప్ వ్యాఖ్యలు చేసిన తరువాతనైనా మనదేశ వైఖరిని పునరాలోచించుకోవడం అవసరం. ఐరాస ప్రజాస్వామికీకరణలో భాగస్వాములుగా మారాల్సిన బాధ్యత మన దేశానికి ఉంది.

# సీమ సమస్యలపై నాన్చివేత

## వెనకబాటుకు అందరూ బాధ్యులే

**కడప,తెలంగాణ దిశ :**సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉ ంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ–నీవా, గాలేరు–నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్ధ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా–అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

## ఐరాస వేదికగా పాక్ ప్రధానికి గట్టిగా బదులిచ్చిన..

# పేటల్ గహ్లోత్.. ఇంతకీ ఎవరీమె..?


న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంపై భారత దౌత్యవేత్త పేటల్ గహ్లోత్ గట్టిగా బదులిచ్చిన విషయం తెలిసిందే.పాకిస్థాన్ తన విదేశాంగ విధానంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలను చెబుతోందంటూ ధ్వజమెత్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం, ఎగుమతి చేయడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని గహ్లోత్ అన్నారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇవ్వడం, ఉగ్రవాద శిబిరాలను నడపడం వంటి పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ఆమె ఎత్తిచూపారు. ఈ ద్వంద్వ వైఖరి ఇప్పుడు ప్రధాని స్థాయికి చేరిందంటూ కడిగిపారేశారు. అంతర్జాతీయ వేదికపై పాక్ ప్రధానిని కడిగిపారేసిన ఈ యువ దౌత్యవేత్త గురించి ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇంతకీ గహ్లోత్ ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..
పేటల్ గహ్లోత్ న్యూఢిల్లీలో జన్మించారు. ముంబైలోని సెయింట్ జేవియర్ కాలేజీ నుంచి పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పొందారు. ఆ తర్వాత ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీ ఫర్ విమెన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. 2015లో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ (%×ఖీూ%)లో చేరి దౌత్యవేత్తగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఈ పదేళ్లలో అనేక విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. గహ్లోత్ ప్రస్తుతం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత మిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అక్కడ ఆమె ప్రపంచ శాంతి, భద్రత,




సహకారంపై చర్చల్లో భారత్ తరఫున తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. యూఎన్ పోస్టింగ్‌కు ముందు గహ్లోత్ విదేశాంగ మంత్రిత్వ శాఖ యూరోపియన్ వెస్ట్ డివిజన్‌లో అండర్ సెక్రటరీగా సేవలందించారు. అంతేకాదు, పారిస్, శాన్ ఫ్రాన్సిస్కోలోని ఇండియన్ కాన్సులేట్స్‌లో కూడా పనిచేశారు.వృత్తిరీత్యా దౌత్య వేత్త అయినప్పటికీ.. గహ్లోత్‌లో మరో కోణం కూడా ఉంది. ఆమెకు సంగీతమంటే పిచ్చి. సమయం దొరికినప్పుడల్లా గిటార్ వాయిస్తూ పాటలు పాడుతుంటారు. వాటిని సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో కూడా పోస్టు చేస్తుంటారు. ఆమె 'గిటార్ డిప్లొమాట్' అని కూడా గుర్తింపు పొందారు. ఇటీవలే రోజుల్లో కూడా గహ్లోత్ కొన్ని పాటలు పాడి వాటిని ఎక్స్‌లో పోస్టు చేశారు. అవి ఇప్పుడు విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

# సూర్యుడి దృష్టితో పవర్‌ఫుల్‌గా శని..!

## ఈ మూడు రాశులవారి జీవితాల్లో ఊహించని మార్పులు..!



జ్యోతిషశాస్త్రం ప్రకారం శని భగవానుడిని న్యాయానికి అధిపతిగా పేర్కొంటారు. మకర, కుంభరాశుల పాలకగ్రహం. ప్రస్తుతం శనైశ్చరుడు మీనరాశిలో సంచరిస్తున్నాడు. పలు గ్రహాలతో కలిసి పలు యోగాలు ఏర్పరచనున్నాడు. అయితే, కొన్ని గ్రహాల దృష్టి సైతం శనిపై ప్రభావం చూపనున్నాయి.
దాంతో 12రాశుల వారిపై ప్రభావం కనిపిస్తుంది. శనివారం ( న) కర్మఫలదాత అయిన శనిపై గ్రహాలకు అధిపతి అయిన సూర్యుడి దృష్టి పడనున్నది. దాంతో శని బలం రెట్టింపు కానున్నది. దాంతో పలు రాశులవారికి అదృష్టం వరించబోతున్నది. అదృష్ట ద్వారాలు తెరుచుకుంటాయి. అద్భుతమైన పురోగతికి అవకాశం ఉంటుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. శ్రమకు తగ్గ ఫలితం, ఆర్థిక లాభం చేకూరే అవకాశం ఉంది.

**వృషభరాశి..:** ఈ సమయంలో వృషభరాశి వారు కొత్త కొత్త మార్పులను చూస్తారు. కుటుంబ సభ్యుల ప్రశంసలు పొందుతారు. వ్యాపారంలో లాభాలుంటాయి. ఈ సమయంలో కుటుంబ సభ్యుల మద్దతు పొందుతారు. విద్యార్థులకు వారి కృషికి తగ్గ ప్రతిఫలం పొందుతారు. దూర ప్రయాణాలు చేస్తారు. ఈ ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి.

**మిథున రాశి:** మిథున రాశి వారికి వ్యాపారంలో మంచి లాభాలుంటాయి. స్వదేశం, విదేశాల్లో ఆశించిన మేర ఫలితాలు పొందుతారు. ఈ సమయంలో పిల్లల నుంచి శుభవార్త అందుకుంటారు. దాంతో ఆనందం మరింత రెట్టింపవుతుంది. పాత పనుల్లో సమస్యలు ఉంటే సన్నిహితుల మద్దతుతో పూర్తి చేస్తారు. కుటుంబీకుల సహకారం, మద్దతు ఉంటుంది. కొత్త దుకాణం, భూమి, వాహనం కొనుగోలు చేసే అవకాశాలు గోచరిస్తున్నాయి. **వృశ్చిక రాశి:** ఈ సమయం మీకు శుభప్రదంగా ఉంటుంది. మీ జీవితంలో చాలా సానుకూల మార్పులు వస్తాయి. కొత్త ఆస్తి, వాహనాలు మొదలైనవి కూడా కొనుగోలు చేసే అవకాశం ఉంది. కుటుంబం మద్దతు, సహకారం మీకు లభిస్తుంది. ధైర్యం, ఓపికతో ఉంటారు. ఈ సమయంలో వ్యాపారంలో కావాల్సిన లాభాలను చూస్తారు. విద్యార్థులకు ఇది మంచి సమయం. కొత్తగా ఏదైనా కాలేజీలో చేరాలనుకునే వారి కోరిక తీరుతుంది.

# ప్రజాసేవే పరమార్ధమైన మహా దాత..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమరయోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత...ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...ఆక్వా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వోదయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు.చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలు పొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు.మూర్తిరాజు తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన బాపిరాజు, సూరాయమ్మ దంపతుల కు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకానంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపా ధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్తవానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటొ మూర్తిరాజుకి తెలిసింది. మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసాహారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు. అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చినపుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు. ముళ్ళ పూడి హరిశ్చంద్రప్రసాద్ ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు. కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొతాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయకులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీ బొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు, స్నేహితులు కలసి సమావేశాలు ఏర్పాట్లు చేసేవారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు. దానితో చదువు మాని స్వగ్రామానికి తిరిగివెళ్ళారు. ఆతర్వాత చదువు కొనసాగిం చడానికి ప్రయత్నించలేదు. తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు.



సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానో ద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహంచారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ఎల్సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు.

కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావం తులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశా రు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధిచూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీ రంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులుపరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాప కులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణ రాజులు ఆయన శిష్యులే. శ్వాసకోశ, గుండె సంబంధ వ్యాధులతో 2012 నవంబర్ 12న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారు.




# కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం...

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఏటా నూతన సంవత్సర తొలి దినాన్ని, ఐక్య రాజ్య సమితి మిలీనియం డే గా, గ్లోబల్ ఫ్యామిలీ డే గా జరుపు కుంటారు. ప్రతి సంవత్సరం ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ప్రపంచ కుటుంబ దినోత్సవాన్ని జరుపు కుంటారు. కుటుంబాలకు సంబంధించిన సమస్యలపై అవగాహన పెంపొందించడానికి, కుటుంబాలను ప్రభావితం చేసే సామాజిక, ఆర్థిక మరియు జనాభా ప్రక్రియల జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఈ రోజు ఒక ఉపకరిస్తుంది. కుటుంబాలు ఒక దేశం నుండి మరొక దేశానికి, అలాగే ప్రతి జాతీయ సమాజంలో విభిన్న రూపాలు, లక్షణాలను కలిగి ఉంటాయి. కుటుంబాలు వ్యక్తిగత ప్రాధాన్య తలు, సామాజిక పరిస్థితుల వైవిధ్యాన్ని తెలియ జేస్తాయి. భూమిపై ఒక గ్లోబల్ కుటుంబం అంటే వసుదైక కుటుంబంగా అందరూ శాంతి, సామరస్యంతో జీవించాలనే ఆలోచనను ప్రోత్సహించమే ఈ వంబర్ 1997లో, ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కొత్త సహస్రాబ్ది మొదటి సంవత్సరం (2000) ప్రపంచ పిల్లల కోసం శాంతి మరియు అహింస సంస్కృతి కోసం అంతర్జాతీయ దశాబ్దాన్ని ప్రారంభించాలని ఒక ప్రకటన చేసింది. ఆ సందర్భంగా "శాంతి యొక్క ఒక రోజు"గా ప్రకటించ బడింది. అలా గ్లోబల్ ఫ్యామిలీ డేతో పాటు, జనవరి 01ని ప్రపంచ శాంతి దినోత్సవంగా కూడా పాటిస్తారు. కుటుంబం అంటే ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్న వారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. భారతీయ సంస్కృతికి, సంప్రదా యాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. రక్త సంబం ధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు ఇమిడి ఉన్నాయి. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగా యనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అంద రిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదం డ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మర దళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్ర తో కళకళలాడే ఉమ్మడి కుటుం బాలు సిరి సంపదల నిల యాలు.

## మహాత్ముని ఆంతరంగికుడు

# మహదేవ్ దేశాయ్..




మహదేవ్ దేశాయ్ పేరు చాలా మందికి తెలియకపోవచ్చు. ఈ తరం వారికి ఈ పేరు అపరిచితమై ఉండవచ్చు. జాతిపిత మహాత్మాగాంధీ సేవకోసం సర్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి. అంతకన్నా ఆంతరంగికుడు. ఆయన లేకుండా మహాత్ముని జీవితం గురించి సంపూర్ణంగా తెలిసేది కాదంటే అతిశయోక్తి కాదేమో. ఆయన ఆయన మహాత్మా గాంధీ యొక్క వ్యక్తిగత కార్యదర్శి. గాంధీకి సంబంధించిన ప్రతి విషయం ఆయనే స్వయంగా దేశాయే చూసేవారు. మహదేవ్ దేశాయ్ (1 జనవరి 1892– 15 ఆగస్టు 1942) భారత స్వాతంత్ర్య సమర యోధులు, రచయిత. మహదేవ్ దేశాయ్ 1892 జనవరి 1 న గుజరాత్ లోని సూరత్ జిల్లాలో సారస్ అనే గ్రామంలో ఉపాధ్యాయుడైన హరిభాయి, జన్మాబెన్ దంపతులకు జన్మించారు. 13 సంవత్సరాల వయసులో మహాదేవ్ దుర్గాబెన్ ను వివాహ మాడారు. ఆయన సూరత్ ఉన్నత పాఠశాల, ముంబయిలోని ఎల్ఫిన్‌స్టోన్ కాలేజిలో చదివారు. ఆయన బి.ఎ పట్టభద్రుడు. మహదేవ్ దేశాయ్ మొదటిసారి 1915 లో గాంధీని కలిసారు. దేశాయ్ 1917లో సబర్మతీ ఆశ్రమంలో ఆయన భార్య దుర్గాబెన్‌తో పాటు చేరారు. ఆ సంవత్సరం చంపారన్ ఉద్యమం జరిగింది. ఆయన డిసెంబర్ 13,1917 నుండి ఆగస్టు 14,1942 వరకు ఆయన మరణించే తేదీ ముందురోజు వరకు ఒక డైరీని నిర్వహించారు. దానిలో ఆయనకు మహాత్మాగాంధీ సాన్నిహిత్యం గురించి వ్రాసారు. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని 1919లో అరెస్టు చేసినపుడు గాంధీజీ తన వారసునిగా దేశాయ్ ను ప్రకటించారు. దేశాయ్ మొదటిసారి 1921 లో అరెస్టు కాబడి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆయన 25 సంవత్సరాలపాటు గాంధీజీకి వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్నారు. ఆయన నిజానికి గాంధీకి హెూం, విదేశాంగ కార్యదర్శి. ఆయన ప్రతీ విషయాన్ని నిర్వహించేవారు. అన్ని యేర్పాట్లు చేసేవారు. ఆయన కార్యాలయాన్ని ఒక అతిథి గృహంగా, వంటగదిగా నిర్వహించే వారు. ఆయన అనేక మంది అతిథులను చూసేవారు. గాంధీజీ కంటే ముందే వేకువ జామున లేచేవారు. రెండవది గాంధీతో నిరంతరం గడపేవారు. ఆరోజు జరిగిన విషయలను డైరీలో నమోదు చేసేవారు. 1920 లో మోతీలాల్ నెహ్రూ తన వార్తాపత్రిక అయిన ఇండిపెండెంట్ ను అలహాబాద్ నుండి నడపడానికి గాంధీ నుండి మహాదేవ్ దేశాయ్ సేవలను కోరారు. ఇండిపెండెంట్ ప్రింటింగ్ ప్రెస్‌ను బ్రిటిష్ ప్రభుత్వం జప్తు చేసిన తరువాత చేతితో వ్రాసిన సైక్లోస్టైల్ వార్తాపత్రికను బయటకు తీసుకురావడం ద్వారా దేశాయ్ ఒక సంచలనాన్ని సృష్టించారు దేశాయ్. 1921 లో దేశాయ్‌ను తన రచనలకు ఒక సంవత్సరం కఠినమైన జైలు శిక్ష విధించారు. దేశాయ్ 1924 లో నవజీవన్ సంపాదకుడిగా బాధ్యతలు స్వీకరించారు. 1925 నుండి గాంధీ ఆత్మకథ, యంగ్ ఇండియాలో దాని సీరియల్ ప్రచురణ కోసం ఆంగ్లంలోకి అనువాదం ప్రారంభించారు. మరుసటి సంవత్సరం ఆయన సత్యాగ్రహ ఆశ్రమ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ అయ్యారు. నవజీవన్ లో ప్రచురించిన తన వ్యాసానికి గుజరాతీ సాహిత్య పరిషత్ నుండి బహుమతిని వచ్చింది.

ఆయన సర్దార్ పటేల్‌తో కలిసి బార్డోలి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గుజరాతీలోని సత్యాగ్రహ చరిత్రను వ్రాసారు. దీనిని అతను ఆంగ్లంలోకి ది స్టోరీ ఆఫ్ బార్డోలిగా అనువదించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆయన్ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కాని గాంధీ–ఇర్విన్ ఒప్పందాన్ని అనుసరించి, జైలు నుండి విడుదలయ్యారు. ఆయన 25 సంవత్సరాలపాటు గాంధీజీకి వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్నారు. ఆయన నిజానికి గాంధీకి హెూం, విదేశాంగ కార్యదర్శి. ఆయన ప్రతీ విషయాన్ని నిర్వహించేవారు. అన్ని యేర్పాట్లు చేసేవారు. ఆయన కార్యాలయాన్ని ఒక అతిథి గృహంగా, వంటగదిగా నిర్వహించే వారు. ఆయన అనేక మంది అతిథులను చూసేవారు. గాంధీజీ కంటే ముందే వేకువ జామున లేచేవారు. రెండవది గాంధీతో నిరంతరం గడపేవారు. ఆరోజు జరిగిన విషయలను డైరీలో నమోదు చేసేవారు. 1920 లో మోతీలాల్ నెహ్రూ తన వార్తాపత్రిక అయిన ఇండిపెండెంట్ ను అలహాబాద్ నుండి నడపడానికి గాంధీ నుండి మహాదేవ్ దేశాయ్ సేవలను కోరారు.గాంధీతో పాటు మిరాబెన్, దేవదాస్ గాంధీ, ప్యారేలాల్ లతో కలిసి రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యాడు. కింగ్ జార్జ్ %ఎ% ను కలిసేందుకు వెళ్ళిన గాంధీతో పాటు వెళ్ళిన ఏకైక వ్యక్తి ఆయన. 1932 లో దేశాయ్‌ను మళ్లీ అరెస్టు చేసి గాంధీ, సర్దార్ పటేల్‌తో కలిసి జైలుకు పంపారు. 1933 లో విడుదలైన తరువాత, ఆయన్ను తిరిగి అరెస్టు చేసి బెల్గాం జైలులో అదుపులోకి తీసుకున్నారు. జైలులో ఉన్న ఈ సమయంలోనే ఆయన "గీత ప్రకారం గాంధీ" పుస్తకాన్ని రాశారు. ఇది ఆయన మరణానంతరం 1946 లో ప్రచురించ బడింది. దేశాయ్ 1939 లో రాక్‌కోట్, మైసూర్ రాచరిక రాష్ట్రాలలో ప్రజల ఉద్యమాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. 1940 వ్యక్తిగత సత్యాగ్రహ సమయంలో సత్యాగ్రహాలను ఎన్నుకునే బాధ్యతను తీసుకున్నారు. దేశాయ్ యొక్క చివరి జైలు శిక్ష 1942 ఆగస్టు 8 నాటి క్విట్ ఇండియా ప్రకటన తరువాత జరిగింది. ఆయన 1942 ఆగస్టు 9 ఉదయం అరెస్టు చేయబడ్డారు. ఆరు రోజుల తరువాత భారీ గుండె పోటుతో మరణించే వరకు గాంధీతో పాటు అగా ఖాన్ ప్యాలెస్‌లో ఉన్నారు. ఆగస్టు 15 1942 న ఉదయం మరణించేటప్పుడు దేశాయ్‌కు 51 సంవత్సరాలు. ఆ ప్రదేశంలో ప్రస్తుతం ఆయన సమాధి ఉంది. భారత తపాలా శాఖ దేశాయ్ గౌరవార్థం 1983లో తపాలా బిళ్ళపై ఆయన బొమ్మను ముద్రించింది.

# బ్రెజిల్‌లో సుడిగాలుల బీభత్సం - ఐదుగురు మృత్యువాత



బ్రసిల్లా:దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్నిప్రాంతా లను సుడిగాలి తుడిచి పెట్టింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృత్యువా తపడ్డా రు.130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే మునిసిపాలిటీ లో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాప డ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది. ఈ ఘటనలో 30 మందికి తీవ్రగాయాల య్యాయని, వంద మందికి మాత్రం స్వల్పగాయాలయ్యాయని స్థానిక రెస్క్యూ ఏజెన్సీ తెలిపింది. 14 వేల జనాభా కలిగిన రియో బోనిటో డో ఇగువాకులో గంటకు 180 నుండి 250 కిలోమీటర్ల వేగంతో వీచినట్లు పరానా పర్యావరణ వాతావరణ శాఖ తెలిపింది. ఈ విపరీతమైన గాలుల వల్ల చెట్లు కూలిపోయాయి నష్ట వాటిల్లందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఘటనపై పరానా గవర్నర్ రతినో జూనియర్ స్పందించారు. భద్రతా బలగాలు అప్రమత్తమై ఈ తీవ్ర తుఫానుల బారినపడిన నగరాలను పర్యవేక్షిస్తున్నాయని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో తెలిపారు. పరానాతోపాటు దక్షిణ రాష్టాలైన శాంటా కాటరినా, రియో గ్రాండేడో సుల్‌లకు కూడా తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ప్రయాణికులకు ఇండిగో రూ.610 కోట్లు రిఫండ్!



ఇటీవల తలెత్తిన ఇండిగో సంక్షోభం గురించి తెలిసిందే. వందల కొద్దీ ఇండిగో విమానాలు క్యాన్సిల్ అవడమే కాకుండా వందల ఫ్లయిట్స్ గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి.దీనిపై ఇండిగో క్షమాపణలు చెప్పినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా స్పందించి, ప్రయాణికులకు తక్షణమే రీఫండ్ చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది.కాగా ఇప్పటివరకు రద్దయిన, ఆలస్యమైన ఇండిగో విమానాల టికెట్లకు సంబంధించి రూ.610 కోట్ల మేర రీఫండ్ చేసినట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. అలాగే ఫ్లయిట్స్ రీషెడ్యూల్ చేసేందుకు ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయరాదని సంస్థకు తెలిపింది. ప్రయాణికులకు చెందిన 3,000 లగేజీలను డెలివరీ చేసిందని వెల్లడించింది. సర్వీసులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, లగేజి పూర్తి స్థాయిలో డెలివరీ చేసేందుకు సంస్థ సీఈవో, గ్రూప్ సభ్యులతో కూడిన ఓ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని కేంద్రం ఇండిగోను ఆదేశించింది.

# ఇవి బ్యాటరీలకు ఆధార్ తరహా నెంబర్లు..!

**న్యూఢిల్లీ :** కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ శనివారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల సంబందిత కీలక ముసాయిదా మార్గదర్శకాలు వెలువరించింది. ఇవి కార్లు ఇతర వాహనాలకు అత్యవసరంగా వాడే బ్యాటరీలకు ఇకపై ఆధార్ తరహా నిర్ధిష్ట క్రమ సంఖ్యలను పొందుపర్చేం దుకు ప్రతిపాదించారు. సమర్థవంతమైన రీ ఛార్జింగ్‌కు, వీటి ఉనికి తెలుసుకునేం దుకు (ట్రెసిబులిటి) ఈ నెంబర్ల ప్రక్రియ ఉపయోగపడుతుందని మార్గదర్శకాలలో మంత్రిత్వ శాఖ తెలిపింది. ముసాయిదా అమలులోకి వస్తే బ్యాటరీల ఉత్పత్తిదార్లు లేదా దిగుమతిదార్లు తప్పనిసరిగా వీటికి 21 అంకెల బ్యాటరీ ప్యాక్ ఆధార్ నెంబరు అంటే బిపిఏఎన్‌ను తప్పనిసరిగా పొందుపర్చుకోవల్సి ఉంటుంది. లేకపోతే ఇటువంటి బ్యాటరీలు ఉ




నికిలోనికి రావడానికి వీలుండదు. బిపిఏఎన్ అధికారిక పోర్టల్‌లో సంబంధిత బ్యాటరీ ప్యాక్ డైనమిక్ డేటాను జతచేయాల్సి ఉంటుంది. ఈ మేరకు బ్యాటరీల ఉత్పత్తిదార్లకు ఈ నిబందన తప్పనిసరి చేస్తారు. మార్కెట్‌లోకి పంపే ప్రతి బ్యాటరీకి ఈ నెంబరు నిర్ధిష్టంగా ఉండటంతో వాటిని గుర్తించేందుకు వీలేర్పడుతుంది.

# 2026లో బంగారం ధర ఎలా ఉంటుంది..?



బంగారం ధరలు గణనీయంగా తగ్గే అవకాశం తక్కువగానే ఉన్నాయంటున్నారు. ధరలు తగ్గినప్పుడల్లా భారతదేశం, ఆసియా ఆభరణాల మార్కెట్లు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులు తమ కొనుగోళ్లను పెంచుకుంటారని, ఇది ధరలకు మద్దతు ఇస్తుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. 2025 ప్రారంభం నుండి, బంగారం ధరలు క్రమంగా పెరిగాయి. వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. 2025 లో అత్యధిక దిగుబడినిచ్చే ఆస్తులలో బంగారం ఒకటి. పెరుగుతున్న బంగారం, వెండి ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు. తత్ఫలితంగా, 2026 కొత్త సంవత్సరంలో బంగారం ధరలు ఎలా ఉంటాయో అని అందరూ ఆలోచిస్తున్నారు. ప్రపంచ బంగారు మండలి ఇప్పుడు బంగారం రేటుకు సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది బంగారం ధరలను పెంచడానికి మూడు కీలక అంశాలు దోహదపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికాలో వడ్డీ రేటు కోతలు, అలాగే పెట్టుబడిదారులు సురక్షిత స్వర్గధామాల కోసం వెతుకులాట. ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే బంగారం దాని ప్రస్తుత స్థాయి కంటే 15% నుండి 30% వరకు ఖరీదైనదిగా మారవచ్చు. ఇది సాధారణ కుటుంబాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.

2025 ప్రారంభం నుండి, బంగారం ధరలు క్రమంగా పెరిగాయి. వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. 2025 లో అత్యధిక దిగుబడినిచ్చే ఆస్తులలో బంగారం ఒకటి. పెరుగుతున్న బంగారం, వెండి ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు. తత్ఫలితంగా, 2026 కొత్త సంవత్సరంలో బంగారం ధరలు ఎలా ఉంటాయో అని అందరూ ఆలోచిస్తున్నారు. ప్రపంచ బంగారు మండలి ఇప్పుడు బంగారం రేటుకు సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది బంగారం ధరలను పెంచడానికి మూడు కీలక అంశాలు దోహదపడతాయి. వచ్చే ఏడాది పెళ్లిళ్లు ప్లాన్ చేసుకునే కుటుంబాలు నగల కోసం ఎక్కువ బడ్జెట్ చేయాల్సి రావచ్చు. ఇప్పటికే నగలు కొనాలని ఆలోచిస్తున్న వారు ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే వారు ఎంత త్వరగా కొనుగోలు చేస్తే అంత ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి.

బంగారం ధరల తగ్గుదలని పూర్తిగా తోసిపుచ్చలేమని ప్రపంచ బంగారు మండలి చెబుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందితే, డాలర్ బలపడితే, 2026లో అమెరికా బాండ్ దిగుబడి పెరిగితే, బంగారం ధరలు 5% నుండి 20% వరకు తగ్గవచ్చు. అయితే బంగారం ధరలు గణనీయంగా తగ్గే అవకాశం తక్కువగానే ఉన్నాయంటున్నారు.

# రూ.9 లక్షల కోట్లకు ఎస్‌బీఐ గృహ రుణాలు..!

ఈ ఏడాది నవంబరులో తమ తనఖా (గృహ) రుణాల విలువ రూ.9 లక్షల కోట్లను అధిగమించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ సి.శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. రిటెయిల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ఆర్ఏఎం) విభాగంలో జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రుణాల వృద్ధి 14 శాతానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం రుణాల్లో ఆర్ఏఎం వాటా 67% కాగా, సెప్టెంబరులో ఇవి రూ.25 లక్షల కోట్ల మైలురాయిని మించాయి. 'దేశ ఆర్థిక వృద్ధి మెరుగుపడటంతో, 2025-26కు రుణాల




వృద్ధి లక్ష్యాన్ని 12% నుంచి 14 శాతానికి పెంచాం. ఆర్ఏఎం విభాగం చూస్తే.. ఎంఎస్ఎంఈ విభాగం 17-18 %,వ్యవసాయం, రిటెయిల్ విభాగాలు దాదాపు 14% చొప్పున వృద్ధి సాధిస్తున్నాయి' అని శెట్టి వెల్లడించారు. పసిడి తనఖా రుణాల్లో బ్యాంక్ మంచి వృద్ధి సాధిస్తోందని, వ్యక్తిగత రుణాలు కూడా రెండంకెల వృద్ధి నమోదుచేయొచ్చని అన్నారు. కార్పొరేట్ రుణాలు కూడా దిగువ రెండంకెల వృద్ధిని సాధించొచ్చని తెలిపారు. దీంతో మొత్తంగా రుణాల వృద్ధి 12-14% సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. ఆర్‌బీఐ తాజాగా రెపో రేటులో 0. 25% కోత విధించినా.. 3% నికర వడ్డీ మార్జిన్ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు.


# భారీగా విలువ కోల్పోయిన ఇండిగో షేర్లు..!




వైమానిక సేవల సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా పతనం అవుతున్నాయి. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9 శాతానికి పైగా విలువ కోల్పోయాయి. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఒక్కసారిగా 7శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో 3.92 శాతం (రూ.210.50) నష్టంతో రూ.5,160 వద్ద ట్రేడవుతున్నాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందింది. ఎట్టకేలకు సోమవారం నుంచి సంస్థ కార్యకలాపాలు మెల్లగా సాధారణ స్థితికి చేరుకోవడం మొదలుపెట్టాయి. సోమవారం ఆ కంపెనీ 1,650 విమానాలను నడిపింది. రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ఇప్పటివరకు రిఫండ్ల రూపంలో ఇండిగో.. రూ.610 కోట్లు విడుదల చేసిందని ప్రభుత్వం ఆదివారం వెల్లడించింది. మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని తెలిపింది.

## ఐదేళ్లలోనే లక్షకు రూ. 23 లక్షలు!

# పెరిగిన షేర్ ధర..




పెట్టుబడులు పెట్టాలని చాలా మందికి ఉంటుంది. కానీ ఎప్పుడు ఎక్కడ ఎలా ఎంత ఇన్వెస్ట్ చేయాలి.. రిస్క్ ఎలా ఉంటుంది.. రిస్క్ లేకుండా రిటర్న్స్ ఎలా వస్తాయో సరైన అవగాహన లేక చాలా మంది ఆదిలోనే ఆగిపోతుంటారు.స్టాక్ మార్కెట్ విషయానికి వస్తే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇస్తాయని చెప్పొచ్చు. నిపుణులు కూడా ఇదే చెబుతుంటారు. కానీ.. రిస్క్ కూడా ఉంటుంది. రిస్క్‌ను తట్టుకోగలిగిన వారు.. దీర్ఘకాలంలో మెరుగైన రాబడి కోసం వీటిని పరిశీలించొచ్చని చెబుతుంటారు. అయితే అంత మాత్రాన ఏ స్టాక్ పడితే దాంట్లో ఇన్వెస్ట్ చేస్తామంటే కుదరదు. ఇక్కడ స్టాక్ మార్కెట్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలి. అన్నింటినీ గమనిస్తూ.. సలహాలు తీసుకొని పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మంచి లాభాలు అందుకునేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ దీర్ఘకాలంలో ఊహించని రీతిలో పెరుగుతూ.. ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందిస్తుంటాయి. అలానే కాసుల పంట పండించిన ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కంపెనీ అపార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ కంపెనీ విషయానికి వస్తే.. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ లీడర్‌గా ఉంది. కండక్టర్లు, కేబుల్స్, ఆయిల్స్, పాలీమర్స్, లూబ్రికెంట్స్ తయారీ, సరఫరాదారుగా ఉంది. ఈ స్టాక్ దీర్ఘకాలంలో అద్భుతంగా రాణించింది. శుక్రవారం సెషన్‌లో ఈ స్టాక్ ధర స్వల్పంగా 0.37 శాతం పెరిగి రూ. 8,880 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 35.75 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 11,779 గా ఉండగా.. కనిష్ఠ ధర రూ. 4,308.05 గా ఉంది. ఇటీవల స్వల్పకాలంలో కాస్త నిరాశపర్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. సరిగ్గా ఐదేళ్ల కిందట అంటే 2020 డిసెంబర్ 11న చూస్తే ఈ స్టాక్ ధర రూ. 390 స్థాయిలో కదలాడింది. ఇప్పుడు రూ. 8,880 స్థాయికి చేరింది

# సినిమా..

## ధనుష్ సరసన మళ్లీ సాయిపల్లవి?




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, నటి సాయిపల్లవి వెండితెరపై విజయవంతమైన జోడీగా గుర్తింపు పొందారు. వీరిద్దరి కలయికలో వచ్చిన 'మారి 2' చిత్రం, అందులోని 'రౌడీ బేబీ' పాట సృష్టించిన సంచలనం అందరికీ తెలిసిందే. ఈ హిట్ పెయిర్ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ధనుష్ తన 55వ చిత్రం కోసం దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామితో కలిసి పనిచేయనున్న విషయం విదితమే. ఈ చిత్రంలో కథానాయిక పాత్ర కోసం చిత్రబృందం సాయిపల్లవిని సంప్రదించినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆమెతో చర్చలు కూడా జరిపారని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. 'మారి 2'లో వీరిద్దరి కెమిస్ట్రీకి అద్భుతమైన స్పందన రావడంతో, ఈ కొత్త ప్రాజెక్టుపై అంచనాలు పెరుగుతున్నాయి. 'అమరన్' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న రాజ్‌కుమార్ పెరియసామి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం సాయిపల్లవి బాలీవుడ్‌పై దృష్టి సారించారు. ఆమె హిందీలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణ' చిత్రంలో నటిస్తున్నారు. దీంతో పాటు ఆమె నటించిన 'మేరే రహో' అనే మరో హిందీ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ధనుష్ సినిమాలో ఆమె నటించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

## 'హీరామండి 2'లో తమన్నా - కాజల్ అగర్వాల్ ..



సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'హీరామండి: ది డైమండ్ బజార్' తొలి సీజన్ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అదితి రావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్ తదితర నటీమణులందరినీ భన్సాలీ తన ప్రత్యేక మేకింగ్‌లో అద్భుతంగా చూపించాడని ప్రేక్షకులు, విమర్శకులు ప్రశంసించారు. విడుదలకు ముందు కథ పాత కాలానికి చెందినదన్న కారణంగా సందేహాలు వ్యక్తమైనప్పటికీ, రిలీజ్ తర్వాత ప్రేక్షకుల ప్రేమ ఆ సందేహాలన్నింటినీ పక్కన పెట్టించింది. ఇక ఇప్పుడు సీక్వెల్ కి గ్రీన్ సిగ్నల్ లభించింది. సిరీస్ రైటర్ విభు పూరి తాజాగా ఇచ్చిన సమాచారం ప్రకారం, 'హీరామండి 2' స్క్రిప్ట్ దశలో ఉంది మరియు త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. తొలి సీజన్‌లోని ప్రధాన పాత్రలే కొనసాగనున్నాయి. అయితే వీటితో పాటు పలు కొత్త పాత్రలు కూడా జోడించనున్నారట. బాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, కొత్త పాత్రల్లో రెండు కీలక రోల్స్ కోసం తమన్నా భాటియా, కాజల్ అగర్వాల్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం.. సౌత్ మార్కెట్‌లో 'హీరామండి' మరింతగా కనెక్ట్ కావడం,ఈ ఇద్దరు నటీమణులు పాన్-ఇండియాలో గుర్తింపు తెచ్చుకోవడం, తొలి సీజన్‌లో నటించిన నటీమణుల వయస్సు, ఇమేజ్‌కి ఇవి సరిపోవడం.తమన్నా (వయసు 35),కాజల్ (40) స్టార్ హీరోయిన్స్‌గాను, ఐటమ్ నంబర్లలోనూ, హైవాల్యూ ప్రాజెక్ట్స్‌లోనూ సత్తా చాటిన నటీమణులే. ఓటీటీ ప్రాజెక్టులు కెరీర్‌లో మళ్లీ కొత్త బాటలు తీసుకువెళ్లే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

సౌత్‌లో బలమైన ఫాలోయింగ్ ఉండటం, ప్యాన్-ఇండియా ఆకర్షణ కలగడం వల్ల ఈ ఇద్దరూ భన్సాలీ కథలో సరిగ్గా సరిపోతారనే టాక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో నడుస్తోంది. అయితే అధికారిక ప్రకటన మాత్రం త్వరలోనే రానుంది. ఒకవేళ ఈ కాంబినేషన్ ఫైనల్ అయితే, 'హీరామండి 2'లో తమన్నా%-%కాజల్ స్క్రీన్ ప్రెజెన్స్ మరో లెవెల్‌లో ఉండనుంది.

## క్యాల్షియం లోపం.. ఆమెకు శాపం..!

వయసు పెరుగుతున్న కొద్దీ సాధారణంగానే అందరిలో క్యాల్షియం తగ్గుతుంది. దీంతో ఎముకలు బలహీనపడి,పటుత్వం కోల్పోవడం కూడా సహజమైన విషయమే. కాకపోతే ఈ సమస్య ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన వారిలో కనిపించేది. ఈ మధ్యకాలంలో మాత్రం చిన్న వయసులోనే.. ముఖ్యంగా స్త్రీలలో ఎముకలు బలహీనంగా మారి కీళ్ల నొప్పులు, నడుం నొప్పి, అలసట వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, సూర్యరశ్మికి దూరంగా ఉండటం, క్యాల్షియం లోపం తదితర కారణాల వల్ల మహిళల్లో ఎముకలు బలహీన పడుతున్నాయి. దీన్నే బోన్‌లాస్ లేదా బోలు ఎముకల వ్యాధి అంటారు. బోన్‌లాస్ వ్యాధి రావడానికి గల ప్రధాన కారణాలు, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స పద్ధతులు మొదలైన అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఎముకలు వాటి సాంద్రతను కోల్పోయి పటుత్వం తగ్గిపోతుంది. దీనినే 'బోలు ఎముకల వ్యాధి' లేదా 'బోన్‌లాస్' అంటారు. వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అనికూడా అంటారు. ఈ వ్యాధి పురుషుల కంటే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తుంది. మహిళల్లో బోలు ఎముకల వ్యాధి సాధారణంగా సంభవించే వ్యాధిగా పరిగణిస్తారు. దీనికి కారణం రుతుస్రావం ఆగిపోవడం వల్ల హార్మోన్లలో కలిగే మార్పులు. ఎముకలు వాటి సాంద్రతను కోల్పోయి రంధ్రాలమయమై స్పాంజిలా తయారవుతాయి. ఇలా బలహీనపడిపోయిన ఎముకలు పటుత్వం కోల్పోయి విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. ఆస్టియోపొరోసిస్ వ్యాధి రెండు రకాలు. ఒకటి ప్రైమరీ ఆస్టియోపొరోసిస్, రెండోది సెకండరీ ఆస్టియోపొరోసిస్.

ప్రైమరీ ఆస్టియోపొరోసిస్: రోగికి ఎలాంటి ఇతర వ్యాధులు లేకున్నా వచ్చే బోన్‌లాస్ వ్యాధిని ప్రైమరీ ఆస్టియోపొరోసిస్ అంటారు. ఇది ఎముక ఏర్పడటం తగ్గిపోవడం, రిసాప్షన్ వల్ల వస్తుంది. ప్రైమరీ ఆస్టియోపొరోసిస్ వ్యాధిని%ొ% 'పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్', 'సెనైల్ ఆస్టియోపొరోసిస్' అని రెండు రకాలుగా విభజించారు.

1. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్: ఈ వ్యాధి స్త్రీలలో అధికంగా కనిపిస్తుంది. పోస్ట్ మెనోపాజ్ అంటే మహిళల్లో రుతుస్రావం ఆగిపోవడం. ఈ దశలో కలిగే హార్మోన్ల మార్పిడి వల్ల బోన్ రిసాప్షన్‌కు గురవుతుంది. ఫలితంగా క్యాల్షియం ఎముకలలో నుంచి శరీరంలోకి వచ్చేసి ఎముకలు బలహీనపడతాయి. అంటే ఎముకల్లో ఉన్న క్యాల్షియం నిలువలు తగ్గిపోతాయన్నమాట. సాధారణంగా మహిళల్లో 50 ఏళ్లు దాటుతున్న సమయంలో ఈ దశ మొదలవుతుంది. ఈ వయసులోనే పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్ వ్యాధి వచ్చే అవకాశాలు అత్యధికం. ఈ మధ్యకాలంలో కొందరు మహిళలు 50 ఏళ్లలోపే పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్‌కు గురవుతున్నారు. కారణాలు: ఈ మధ్యకాలంలో 78 శాతం మహిళల్లో 50 ఏళ్ల వయసు లోపే ఆస్టియోపొరోసిస్ (బోలు ఎముక వ్యాధి), ఆర్థ్రైటిస్ (కీళ్లనొప్పులు) సమస్యలకు గురవుతున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది స్త్రీలు తమ ఆరోగ్య సంరక్షణపై దృష్టిపెట్టకపోవడం. రెండోది 45- 50 ఏళ్ల మధ్య వయసులోనే రుతుక్రమం ఆగిపోవడం. సాధారణంగా ఈ వయసులో ఈస్ట్రోజన్స్ (స్త్రీల లైంగిక హార్మోన్లు) తగ్గిపోతుంటాయి. ఫలితంగా మెనోపాజ్‌కు దగ్గరవుతున్న (రుతుక్రమానికి దూరమవుతున్న) మహిళల్లో ఎముకలు పటుత్వం కోల్పోయి, బలహీనమవడం తీవ్రమవుతుంది. కొంతమందిలో మాత్రం మెనోపాజ్‌తో సంబంధం లేకుండానే నడివయసులో వివిధ కారణాల వల్ల బోలు ఎముక వ్యాధి వస్తుంటుంది. దానికి కారణాలు%ొ

శరీరంలో క్యాల్షియం తగ్గిపోవడం. డి- విటమిన్ లోపం. తినే ఆహారంలో పోషక విలువలు లేకపోవడం. వ్యాయామం చేయకపోవడం. మద్యపానం, ధూమపానం అలవాట్లు. నియంత్రణలేని థైరాయిడ్, మధుమేహం.

అధికంగా స్టెరాయిడ్స్ వాడటం, ఫిట్స్‌కు యాంటి ఎపిలెప్సి మందులు అధికంగా వాడటం.

2. సెనైల్ ఆస్టియోపొరోసిస్: సెనైల్ ఆస్టియోపొరోసిస్ వ్యాధి వయసుతో ముడిపడి ఉంటుంది. ఇది స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ వస్తుంది. సాధారణంగా మనిషి పుట్టినప్పటి నుంచి వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో ఎదుగుదల ఉంటుంది. ఇది 30 ఏళ్ల వరకు ఉంటుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. ఎముకలు పటిష్ఠంగా ఎదగాలంటే అందుకు సరిపడా డి-విటమిన్, క్యాల్షియం కావాలి. మనం తినే ఆహారం ద్వారా క్యాల్షియం లభిస్తుంది. డి- విటమిన్ సూర్యరశ్మి ద్వారా అధికంగా దొరుకుతుంది. అయితే, 70 ఏళ్ల వయసు వచ్చేసరికి బోన్ ఫార్మేషన్ (ఎముక ఏర్పడే క్రమం) తగ్గిపోతుంది. దీంతో ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. ఫలితంగా 70 ఏళ్లు దాటిన వారిలో ఆస్టియోపొరోసిస్ రావడం సహజం. పీక్ బోన్ మాస్‌తో: సెనైల్ ఆస్టియోపొరోసిస్, పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరాసిస్ సమస్యలను అధిగమించాలంటే 'పీక్ బోన్ మాస్' అనేది చాలా కీలకం. పీక్ బోన్ మాస్ అంటే ఎముకల సాంద్రత గరిష్ఠ స్థాయికి చేరుకోవడం. స్త్రీలు, పురుషులు ఇద్దరిలోనూ వయసు పెరిగే కొద్దీ ఎముకలు ఎదుగుతుంటాయి. వాటి నిర్మాణం బలపడుతుంది. 30 ఏళ్ల నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే 30 ఏళ్ల వయసు వరకు ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధిక మొత్తంలో డిపాజిట్ అవుతుం టాయి. అందుకే ఈ వయసులో ఏర్పడిన ఎముకల ఎదుగుదలను బ్యాంక్ డిపాజిట్‌లా భావిస్తారు. దీనివల్ల ఏర్పడిన ఎముకల పటుత్వం మహిళల్లో మెనోపాజ్ తర్వాత, పురుషుల్లో 70 ఏళ్లు దాటిన తర్వాత ఏర్పడే ఆస్టియోపొరోసిస్ సమస్యను అధిగమిస్తుంది. అంటే సెనైల్ దశలో బోన్ ఫార్మేషన్ తగ్గిపోయినప్పుడు పీక్ బోన్ మాస్ ఉపయోగపడుతుంది అన్నమాట. దీనివల్ల ఆస్టియోపొరోసిస్ బాధ నుంచి తప్పించుకోవచ్చు. పీక్ బోన్ మాస్ ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

1. పౌష్టికాహారం, 2. శారీరక శ్రమ, 3. జన్యుపరమైన కారకాలు, 4. గొనాడల్ యాక్టివిటీస్.. అంటే కొన్ని రకాల హార్మోన్ల పనితీరు.

పీక్ బోన్ మాస్ సమృద్ధిగా ఉండాలంటే: వయసు పెరిగేకొద్దీ ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధిక స్థాయిలో జమ అవుతుంటాయి. అతి తక్కువ స్థాయిలో విత్‌డ్రా అవుతాయి.

## తెలుగు నేర్చుకుంటున్న ప్రియాంక చోప్రా..




సూపర్ స్టార్ మహేష్ బాబు- దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో పాన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ 'వారణాసి' టైటిల్ అనౌన్స్‌మెంట్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో గ్రాండ్‌గా జరిగింది. మహేష్ ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌తో జక్కన్న ప్రపంచానికి కొత్త రూపాన్ని పరిచయం చేస్తే, బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా ఈవెంట్‌లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. స్టేజ్‌పైకి వచ్చిన ప్రియాంక చోప్రా తెలుగులో "హలో హైద రాబాద్","తగలబెట్టేద్దామా?" అంటూ అభిమానులను పలకరించడంతోహాల్ అంతా హర్షధ్వనులతో మార్మోగింది. ఈ క్యూట్ తెలుగు డైలాగులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఈవెంట్ కోసం ప్రత్యేకంగా తెలుగు ప్రాక్టీస్ చేసిన వీడియోను కూడాఆమె షేర్‌చేయగా, ఆ డెడికేషన్‌పై నెటిజన్లు ఫిదా అవుతున్నారు."సినిమాలో కంటె లైవ్ స్టేజ్‌పై తెలుగు మాట్లాడడం చాలా కష్టం"అంటూ ప్రియాంక చెప్పిన మాటలు అందరిదృష్టిని ఆకర్షించాయి. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక డైరీ మెయింటైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'వారణాసి' చిత్రంలో ప్రియాంకనే హీరోయిన్ అని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఆమె 'మందాకిని' పాత్రలో కనిపించనున్నారు.ఇప్పటికే విడుదలైన ఆమె ఫస్ట్‌లుక్ భారీ హైప్ క్రియేట్ చేస్తుంది. గుహలో దేవతా విగ్రహాల మధ్య చీర కట్టుకుని గన్ పట్టుకుని కనిపించిన మాస్ అవతారం అందరినీ ఆశ్చర్యపరిచింది. టీజర్‌లో ప్రత్యేకంగా చూపించిన చిన మస్తానా దేవి టెంపుల్ సన్నివేశం చర్చనీయాంశమైంది. ప్రమాదంలో చిక్కుకున్న ప్రియాంకను హీరో కాపాడే విజువల్స్ థ్రిల్లింగ్‌గా అనిపించాయి.

చిన మస్తాదేవి తాంత్రిక పూజల్లో ఆరాధించే రౌద్రరూపం. ముఖ్యంగా టిబెటిన్ తాంత్రిక సంప్రదాయాల్లో ఈ దేవికి ప్రత్యేక స్థానం ఉంది.చిన్నమస్తా, ప్రచండ చండిక, జోగని మావంటి పేర్లతో కూడా పిలుస్తారు. టీజర్‌లో ఈ దేవి విగ్రహం చుట్టూ రూపొందిం చిన సన్నివేశాలు సినిమాకు కీలకం కానున్నాయని తెలుస్తోంది.

ఈ పాత్రను రాజమౌళి ఎలా తీర్చిదిద్దారు? ఏ ప్రపంచంలో ఆమె పాత్ర విస్తరించబోతుంది? అనేదానిపై అభిమాను ల్లో భారీ ఆసక్తి నెలకొంది. మహేష్ – రాజమౌళి కాంబినేషన్‌కు తోడు ప్రియాంక చోప్రా శక్తివంతమైన పాత్రలో కనిపించబోతుం డటంతో 'వారణాసి'పై ఎక్స్‌పెక్టేషన్స్ మరింత పెరిగాయి.



## నా కెరీర్‌లో పిల్లలు ఇష్టపడిన మొదటి సినిమా ఇదే..

"థమ్మాలో నాకు బాగా నచ్చిన విషయం ఏంటంటే, ఇది పిల్లలకు నచ్చడం. నా కెరీర్‌లో పిల్లలు ఇష్టపడిన మొదటి సినిమా ఇదే. ఈ సినిమాలోని స్పెషల్ ఎఫెక్ట్స్, కథనం పిల్లలకు అనుకూలంగా ఉంటాయి. నా పిల్లలకు కూడా ఈ సినిమా బాగా నచ్చింది" అని తెలిపారు. ఈ చిత్రంలో పరేశ్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఫైసల్ మాలిక్, గీతా అగర్వాల్ శర్మ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. పాన్ ఇండియా హీరోయిన్ రష్మిక మందన్న మరో హిట్ సినిమాను తన ఖాతాలో వేసుకుంది. బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక జంటగా నటించిన హారర్ కామెడీ చిత్రం 'థమ్మా' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. థియేటర్లలో విడుద లైన ఈ సినిమా, 100 కోట్ల క్లబ్ లో చేరింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 9వ రోజు ఈచిత్రం రూ. 3.25కోట్లు వసూలు చేసింది.

దీంతో సినిమా మొత్తం వసూళ్లు రూ. 104.60 కోట్లకు చేరాయి. రెండో హిందీలో ఈ చిత్రానికి 10.10 ఆక్యుపెన్సీ నమో దైంది. ఉదయం షోలకు 6.28 ఆక్యుపెన్సీ ఉండగా, రాత్రి షోలకు అత్యధికంగా 13.96 నమోదైనట్లు నివేదికలు చెబుతున్నాయి.ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని దినేశ్ విజన్, అమర్ కౌశిక్ మ్యాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మించారు. గోయల్‌అనే జర్నలిస్టు పాత్రలో ఆయుష్మాన్‌ఖురానా నటించగా, రక్తపిశాచి (వాంపైర్) అయిన తాడక పాత్రలో రష్మిక మందన్న కనిపించింది. వీరిద్దరి మధ్య నడిచే విభిన్నమైన ప్రేమకథే ఈ సినిమా. ఈ చిత్రం తన కెరీర్‌లోని అతిపెద్ద కమర్షియల్ హిట్స్‌లో ఒకటిగా నిలవడంపై హీరో ఆయుష్మాన్ ఖురానా ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ సినిమా పిల్లలను బాగా ఆకట్టుకోవడం తనను ఎంతగానో సంతోషపరిచిందని ఆయన అన్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215